


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 26-02-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 135 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఏపీ ఆర్థిక అభివృద్ధిలో విశాఖది కీలక పాత్ర

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖ, తిరుపతి విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని ఏపీ సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు విమానాశ్రయాల అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో విస్తరణపై వివరిస్తూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ, పౌరవిమానయాన శాఖల మంత్రులకు వేర్వేరుగా జగన్ లేఖలు రాశారు. "ఏపీ ఆర్థిక అభివృద్ధిలో విశాఖ కీలక పాత్ర పోషిస్తోంది. విశాఖ.. ప్రముఖ పర్యాటక కేంద్రం, పారిశ్రామిక నగరం అయినందున ఈ నగరం నుంచి విమాన రాకపోకలకు పెద్ద ఎత్తున ఆస్కారం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని విశాఖ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం విశాఖ విమానాశ్రయంలో విస్తరణ, రాకపోకలు పెంచేందుకు భౌగోళిక ఇబ్బందులు ఉన్నాయి. రక్షణ శాఖకు కూడా అత్యంత కీలకమైన ఎయిర్ బేస్ విశాఖ. ఈ నేపథ్యంలో భోగాపురం ఎయిర్ పోర్టును త్వరితగతిన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలి. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం సైట్ క్లియరెన్స్ అనుమతిని పునరుద్ధరించాలి. విమానాశ్రయ అభివృద్ధి కోసం ప్రైవేటు భాగస్వామిని ఏపీ ప్రభుత్వం గుర్తించింది. ఎన్‌ఓసీ లేని కారణంగా నిర్మాణ పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. త్వరితగతిన భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టును అభివృద్ధి చేసేందుకు తక్షణమే సైట్ క్లియరెన్స్ అనుమతి ఇవ్వాలి" అని సీఎం జగన్ లేఖలో పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌లో తెలుగు వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు


అమరావతి: ఉక్రెయిన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌లో చిక్కుకున్న ఏపీ విద్యార్థుల కోసం ఆంధ్రపదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వారిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం సీఎస్ సమీర్ శర్మ సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉక్రెయిన్‌లో తెలుగు వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు జరిగిందన్నారు. కృష్ణ బాబు, ఏ. బాబు, అరుణ్ కుమార్, దినేష్ కుమార్, గీతేష్ శర్మలతో కూడిన బృందంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. కాగా, 1902కి కాల్ చేసి పిల్లల వివరాలు చెప్పాలన్నారు. ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతాల్లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అక్కడికి వారిని రప్పించేందుకు

తరువాయి 2లో..



# దిగివచ్చిన పుతిన్..

## ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధం..






మాస్కో: రష్యా-ఉక్రెయిన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్న వేళ రష్యా అధ్యక్షుడి కార్యాలయం కీలక ప్రకటన చేసింది. ఉక్రెయిన్ అధికారుల బృందంతో చర్చలకు సిద్ధమని తెలిపింది. చర్చలకు బెలారస్ రాజధాని మిన్‌స్క్‌కు రష్యా బృందాన్ని పంపిస్తామని వెల్లడించింది. ఉక్రెయిన్ సైన్యం ఆయుధాలు వీడితే చర్చలకు తాము సిద్ధమేనంటూ ఇప్పటికే రష్యా విదేశాంగశాఖ మంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించారు. ఉక్రెయిన్‌తో చర్చలు జరపాలని ఆయన కూడా సూచించారు. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్ష కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.మరోవైపు యుద్ధాన్ని ఆపాలని.. చర్చలు జరపాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యాను కోరారు. ఈ నేపథ్యంలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లారోవ్ కూడా కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్ సేనలు 'ఆయుధాలు వీడితే' చర్చలకు సిద్ధమని ప్రకటించారు. "ఉక్రెయిన్ వాసులకు అణచివేత నుంచి స్వేచ్ఛ కల్పించేందుకే ఈ సైనిక ఆపరేషన్ చేపట్టాం. దీని తర్వాత వారు తమ భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చు. అయితే ఉక్రెయిన్ ఎదురుదాడికి దిగుతోంది. ఒకవేళ ఉక్రెయిన్ ఆర్మీ సేనలు ఆయుధాలు వదలిపెడితే ఆ దేశంలో మేం చర్చలు జరిపేందుకు సిద్ధం" అని సెర్గీ లావోస్ వెల్లడించారు.

**ఆంక్షలకు ప్రతీకారం తప్పదు..**

మరోవైపు ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధిస్తోన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఆంక్షలకు ప్రతీకారం తప్పదని క్రెమ్లిన్ హెచ్చరించింది. "ఆంక్షలకు ప్రతిచర్య చేపట్టకుండా ఉండబోం" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ అన్నారు.

## తితిదే కీలక నిర్ణయం..

### సిఫార్సు లేఖలపై 'వీఐపీ బ్రేక్' రద్దు



తిరుమల: తితిదే కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనంలో ప్రాధాన్యత ఇచ్చేలా శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. సర్వదర్శనం భక్తులకు కేటాయించేందుకు శుక్ర, శని, ఆదివారాల్లో సిఫార్సు లేఖలపై కేటాయించే వీఐపీ దర్శనాలను రద్దు చేసినట్లు తితిదే ప్రకటించింది. వీఐపీల కోసం కేటాయించిన సమయాన్ని కూడా సామాన్య భక్తులకు కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఆయా రోజుల్లో

తరువాయి 2లో..

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## – రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు

శ్రీకాకుళం : పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందులో భాగమే జగనన్న కాలనీలని, భవిష్యత్తులో అవి ఆదర్శ నగరాలుగా మారనున్నాయని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు వెల్లడించారు. ప్రతి పేదవాడికీ స్థిరాస్తిగా సొంతింటిని అందజేయడమే ప్రభుత్వం సంకల్పమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు పేదలందరికీ ఇళ్లు అందించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జిల్లాలో ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడిభీమవరం, శ్రీకాకుళం



నియోజకవర్గం శ్రీకాకుళం మండలం అంపోలు, నరసన్నపేట నియోజకవర్గం నరసన్నపేట మండలం జమ్ము, టెక్కలి నియోజకవర్గం టెక్కలి శ్యామసుంద రాపురంలలో నిర్మిస్తున్న జగనన్న సంపూర్ణ గృహ లే అవుట్లలో చేపట్టిన జగనన్న కాలనీల లేఅవుట్లను మంత్రి శుక్రవారం సందర్శించారు. పైడిభీమవరంలో జగనన్న కాలనీని పర్యటించిన ఆయన నూతన గృహాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జగనన్న కాలనీలో చేపడుతున్న నిర్మాణాలపై ఆరా తీసిన మంత్రి ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడిభీమవరంలో 2.31 ఎకరాల్లో నిర్మిస్తున్న 84

తరువాయి 2లో..

# పవన్ కల్యాణ్ కాదు ఎన్టీఆర్ సినిమా కోసం ఎదురుచూశారా?

అమరావతి: పవన్ కల్యాణ్ గురించి కాదు ఎన్టీఆర్ సినిమా కోసం ఎప్పుడైనా ఎదురుచూశారా? అని ప్రశ్నించారు ఏపీ మంత్రి పేర్నినాని. పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' చిత్ర విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంగా ఉందన్న ఆరోపణలపై స్పందించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కొన్ని పార్టీలు ఆంధ్రప్రదేశ్‌లో బ్లాక్ మార్కెటింగ్‌ను ప్రోత్సహించాలనుకుంటున్నాయి.

మరోవైపు, దాన్ని తప్పుబట్టాల్సిన టీవీ ఛానళ్లు కొన్ని ఒప్పుగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన జీవోను

తరువాయి 2లో..








ఈ నెల 27వ తేదీన మిలాన్ - 2022 సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నగరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, నేవీ అధికారులుతో కలసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ను నిర్వహించారు. విమానాశ్రయం, ఐఎన్ఎస్ డేగ, డాక్ యార్డు, సర్క్యూట్ హౌస్ లను పరిశీలించి పలు విషయాలు పై చర్చించారు. అక్కడ నుండి బయలు దేరి రామకృష్ణ బీచ్ కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రధాన వేదికను పరిశీలించి నేవీ, పోలీసు అధికారులతో పలు విషయాలు పై చర్చించి కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అతిథి సింగ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, పలువురు నేవీ, పోలీసు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి సెంటు భూమికి సాగునీరు

## - శాసన సభాపతి తమ్మినేని సీతారాం -



శ్రీకాకుళం : ప్రభుత్వం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులన్నీ పూర్తయితే ప్రతి సెంటు భూమి కి సాగునీరు అందుతుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి మార్కెట్ యార్డు వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ద్వారా సుమారు 872 లక్షల నిధులతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ కు శాసనసభాపతి ముఖ్యఅతిధిగా పాల్గొని శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ సి ఐ, సివిల్ సప్లై, వేర్ హౌస్ ఎన్ని గోడౌన్ లు ఉన్న ఇంకా కొరతగా ఉందన్నారు. జిల్లాలో 12 లక్షల టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నామని రాబోయే రోజుల్లో నాగావళి వంశధార అనుసంధానం, నేరడి బ్యారేజి పనులు ప్రారంభం కాబోతుంది.అని అదే విధంగా వంశధార బహుదా నదుల అనుసంధానం చేయడానికి సర్వే పూర్తి కావస్తున్నాయాని ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలం అవుతుందని ఖరీఫ్, రబీ ల ద్వారా సుమారు 30 లక్షల టన్నుల ధాన్యం పండిస్తామని  అన్నారు. దేశంలోనే శ్రీకాకుళం జిల్లా అన్నపు గిన్నె (రైస్ బౌల్) గా మారుతుందని అన్నారు. ప్రతి మండలానికి ఒక గోడౌన్ మరియు రైస్ మిల్లు ఉండే విధంగా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ గోడౌన్ నిర్మించడం వల్ల కొంత మందికి ఉపాధి కలుగుతుందని అదేవిధంగా ఆ ప్రదేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కూడా ఎవరైనా గోడౌన్ నిర్మిస్తామని ముందుకు వస్తే అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ కరీముల్లా షేక్ అమీన్, గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కంటానాథ్ రెడ్డి, తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి కే వీ జి సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ లావేటి అనిల్ కుమార్, పి ఏ సి ఎస్ అధ్యక్షులు కోవిలాపు శేఖర్ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్లాట్లు గల జగన్న కాలనీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇప్పటికే 59 ప్లాట్లు గ్రౌండింగ్ కాగా మిగిలినవి భూమిపూజ పనులు పూర్తి అయి వివిధ స్థాయిలలో నిర్మాణాలు జరుగుతున్నాయని గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు ఎన్.గణపతి మంత్రికి వివరించారు. కాలనీలో నిర్మాణం పూర్తి అయిన గృహాలను పర్యటించి లబ్ధిదారులతో నేరుగా ముచ్చటించారు. తదుపరి అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 17 వేల పైచిలుకు జగనన్న లేఅవుట్ల ద్వారా 32 లక్షల మందికి ఇళ్లు అందిస్తున్నామని, అన్ని చోట్లా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించిన సామగ్రిని లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్నామని, సుమారు రూ.750 కోట్ల బిల్లులు ఇప్పటి వరకు అయిన పనులకు మంజూరు చేశామని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.32 వేల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే లోగా ప్రతి కాలనీలో హెల్త్ సెంటర్, సచివాలయం, అంగన్వాడీలు, పాఠశాలలు, ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని  స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఇళ్లు మంజూరు కానివారు ఎవరైనా సొంత స్థలం కలిగి ఉంటే వెంటనే ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక యజ్ఞంలా ఈ ప్రక్రియను కొనసాగించి ఉగాది నాటికి శతశాతం పనులు ప్రారంభయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఇళ్ల నిర్మాణాలపై కొందరు చేస్తున్న విమర్శలు సరికాదన్నారు. సభలో పలువురు లబ్ధిదారులు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం లో గృహం మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గం శ్రీకాకుళం మండలం అంపోలు గ్రామంలో 1134 ప్లాట్లు 24.60 ఏకరాల్లో జగనన్న కాలనీ నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు, శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎం.వి.పద్మావతి, రాష్ట్ర కళింగకోమటి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ చైర్మన్లు

అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ డి.దొరబాబు, సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, నవరత్నాల ఎగిక్యూటివ్ వైస్ చైర్మన్ నారాయణ మూర్తి, హౌసింగ్ బోర్డు చైర్ పర్సన్ లత, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.గణపతి, ట్రాన్స్ కో పర్యవేక్షక ఇంజినీర్ మహేంద్రనాథ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ వి.రవికుమార్, మండల ప్రత్యేక అధికారులు, జెడ్.పి.టి.సి.లు,ఎం.పి.టి.సిలు,ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తితిదే కీలక నిర్ణయం..

సర్వదర్శనం భక్తుల సౌకర్యార్థం అదనంగా దర్శన టోకెన్లు జారీ చేసేందుకు నిర్ణయించామని పేర్కొంది. ఇప్పటికే సర్వదర్శనం భక్తులకు రోజుకు 30వేల టోకెన్లను తితిదే జారీ చేస్తోంది. తాజా నిర్ణయంతో సర్వదర్శనం భక్తులకు మరో రెండు గంటల దర్శన సమయం పెరగనుంది.

## ఉక్రెయిన్‌లో తెలుగు వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

చర్యలు తీసుకుంటు న్నామన్నారు. వారి కోసం o48660460814, o48606700105 నంబర్లతో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. అయితే, కం?ట్రోల్ రూమ్ నెంబర్లకు ఇప్పటికే 130 మంది కాల్ చేశారని, వారిలో వెయ్యి మంది తెలుగు విద్యార్థులు ఉన్నారని చెప్పారు.

విద్యార్థుల కోసం ప్రతీ జిల్లా కలెక్టర్ ఆఫీసులో జిల్లా సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. స్వరాష్ట్రానికి విద్యార్థుల తరలింపుపై సీఎం జగన్ ప్రతీ రోజు సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రతీ విద్యార్థిని ట్రేస్ చేసి రోడ్డు మార్గంలో వారిని బోర్డర్‌కు తీసుకువచ్చి అక్కడి నుంచి విమానంలో రాష్ట్రానికి రప్పిస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని వెల్లడించారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటం ఉధృతం



గాజువాక : (విజయభాను న్యూస్ ): విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద  జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం తో 379 వ రోజుకు చేరుకున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ట్రాఫిక్ విభాగం ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్న ఈ దీక్ష నుద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్య రామ్, గంధం వెంకట్రావు, వైటి దాస్, సంపూర్ణం, వరసాల శ్రీనివాస్, ఎన్.రామారావు మాట్లాడుతూ మన పోరాటానికి రాజకీయ పోరాటం కూడా తోడు కావాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రం లో బిజెపి మినహా మిగిలిన రాజకీయ పార్టీలు ఈ పోరాటానికి ప్రత్యక్ష మద్దతును తెలుపుతున్నాయని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాజకీయ పక్షాలు తమ ఎజెండాలను ఈ అంశంలో పక్కకు పెట్టి మా నినాదం ఒకటే అని పేపర్ ల వరకు ప్రకటనలు చేస్తున్నారని వారు వివరించారు. వారు ప్రత్యక్ష ఆందోళనకు తమ శ్రేణులను తయారుచేసి కేంద్ర బిజెపిపై పోరాటానికి ఇది సరైన సమయమని వారన్నారు. కనుక ఈ ఉద్యమంలో మన అందరి భాగస్వామ్యం మరింత పెరగాలని వారు పిలుపునిచ్చారు.

దీక్షా శిబిరంలో ట్రాఫిక్ విభాగం ప్రతినిధులు జె. రామన్న, ఎమ్. త్రిమూర్తులు, పి హర్ నాథ్, ఎస్ బాబు రావు, పివి రమణ, జి శ్రీనివాసరావు, ఎస్ గోవిందరావు, ఎన్ ఎస్ రెడ్డి, బి కిరణ్ కుమార్, కె. బ్రహ్మయ్య, సిహెచ్ సూర్యారావు తదితరులతోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నసమారాధన




గాజువాక : (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 66వ వార్డు పరిధి కైలాష్ నగర్లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం వేడుకల్లో గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,66వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్  స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందజేసి ఆలయ అర్చకుల మంత్రోర్చనలతో పూజలో పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమం ప్రారంభించి దేవుని ప్రసాదం భక్తులకు వితరణ చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు కరణం వేణుగోపాలరావు,రెడ్డి జగన్నాధం,కర్రి జగన్మోహన్,కమిటీ పెద్దలు,సభ్యులు,యువత,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా కోటి సంతకాలు సేకరణ




గాజువాక : (విజయభాను న్యూస్ ): విశాఖ స్టీల్ ఉక్కు అఖిల పక్ష పోరాట పరి రక్షణ కమిటి ఆధ్వర్యంలో ఉక్కు ప్రవేటి కరణకు వ్యతిరేకంగా శుక్రవారం  కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం లక్ష్మీపురం సంత దగ్గర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో  87వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు  దుగ్గపు దానప్పాలు,  కమిటీ సభ్యులు కర్రీ వీరాస్వామి, నర్సింహా నాయక్, రాజా నాయకు, రామశేఖర్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గున్నారు.

# ఫార్మా నిర్వాసితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఎపిఐసీసీ

## -విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం



గాజువాక : (విజయభాను న్యూస్ ): ఏపీ ఐసీసీ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ భూ సేకరణ  కార్యాలయం పూర్తిగా రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి ఫార్మా నిర్వాసితుల జీవితాలతో ఏపీ ఐసీసీ చెలగాటం అడుతుందని  విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం ఫార్మాసిటీ కొలనిలో జరిగిన సమావేశంలో కసిపల్లి మాట్లాడుతూ గత ప్రతిపాదనలు మేరకు  2004 సంవత్సరం కటాఫ్ కాకుండా 2022 నేటి వరకు ఎటువంటి షరతులు లేకుండా అర్హులందరికీ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల స్థాపనకు కొరకు భూములు,ఇల్లు ఇచ్చి త్యాగం చేసిన నిర్వాసితులకు అడుగడుగునా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఏపీ ఐసీసీ నిర్వహకం వెలుగులోకి వచ్చింది. 2500 ఎకరాలు పూర్తి పంచాయతీ, 500 కుటుంబాలు ఉన్న లేమర్తి గ్రామంలో 300 పై చి లుకు ఉన్న మేజర్ సన్స్ పట్టాలుకు కేవలం 13 మందికే రావడం ఫార్మా నిర్వాసితులకు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.. గతంలో చాలా సందర్భాల్లో నిర్వాసితులు ఏపీ ఐసీసీ అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అయిన తీరు మారని ఏపీ ఐసీసీ భూ సేకరణ కార్యాలయం. గతంలో ఫార్మా నిర్వాసితులకు మేజర్, మ్యారేజ్ సన్స్ పట్టాలు  మేజర్ సన్స్ కు కేవలం 13 మందికి మాత్రమే ఏ నిబంధనలు ప్రకారం,ఏ రూల్స్ ప్రకారం,ఏ జీవో ప్రకారం ఇచ్చారో తెలియక తలలు పట్టుకుంటున్న నిర్వాసితులు. గతంలో అప్పటి అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ ప్రకాష్ పలు హామీలు ఇచ్చి మా గ్రామాలను తరలించారు. నేడు అనేక షరతులు పెట్టి వేధిస్తున్న ఏపీఐఐసీ. నిబంధనలు ప్రకారం ఏపీ ఐసీసీ కార్యాలయం నుంచి ఏ లిస్ట్ వచ్చిన,ఎ కార్యక్రమం జరిగిన నిర్వాసితులకు ముందుగా తెలియపరచాలి. వార్డు సచివాలయంలో కానీ నోటీసులో పొందుపరచి తెలియజేయాలి కానీ నిబంధనలుకు తూట్లు పొడుస్తూ గుట్టు చప్పుడు కాకుండా మమా అనిపించేస్తున్నారు. 50 సంవత్సరాలు వయస్సు దాటినా ఇప్పటికి పట్టాలు రానివాళ్ళు ఎంతో మంది వయస్సు ఉన్నారు. కానీ అంతకన్నా తక్కువ వయస్సులో ఉన్నవారికి చాలా ఈజీగా మేజర్ సన్స్ పట్టాలు రావడం గమనార్హం. ఇప్పటివరకు రద్దు అయిన పట్టాలపై చర్యలు తీసుకునే దాఖలాలు లేవు అని అన్నారు. హామీ మేరకు కొడుకులు లేని తల్లిదండ్రులుకు కూతుర్లు కు,భర్త లేని వితంతువులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పట్టా వచ్చింది ఒకరి పేరు మీద అయిన పట్టా ఉన్నది మరొకరి పేరు మీద. తీగ లాగితే డొంక కదిలేలా పరిస్థితి ఉన్న మనకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్న ఏపీ ఐసీసీ.351 పట్టాల్లో పలు అక్రమాలు జరిగాయి అంటూ నిర్వాసితులు చేస్తున్న పలు ఆరోపణలు తరచూ వినబడుతున్నాయి.అయిన చోద్యం చూస్తున్న, ఏపీఐఐసీ, పరవాడ తహశీల్దార్ కార్యాలయం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి సమగ్రమైన విచారణ జరిపించాలని, 2022 వరకు అర్హులైన నిర్వాసితులకు అందరికి ఎటువంటి కటఫ్ లేకుండా తక్షణమే పట్టాలు మంజూరు చేసేలా న్యాయం చేయాలని కసిపల్లి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లేమర్తి మాజీ సర్పంచ్ చిమ్మిటి అర్జునరావు, నిర్వాసిత నాయకులు దాసరి ఆదిత్య, మాజీ యంపీటీసీ పప్పుల సుజాతకనకరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ దాసరి గణేష్,మాజీ వార్డు మెంబర్ నర్సింగరావు,నిర్వాసితుల నాయకులు దాసరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ కల్యాణ్ కాదు ఎన్టీఆర్ సినిమా కోసం ఎదురుచూశారా?

తాత్కాలికంగా నిలిపి, జాయింట్ కలెక్టర్ల దగ్గర అనుమతి తీసుకోమని హైకోర్టు తీర్పునిచ్చింది. దానికి అనుగుణంగా మీరెందుకు చేయరు? మా ఇష్టారాజ్యం అంటే ఎలా కుదురుతుంది? ఈ నెల 21న టికెట్ ధరల విషయమై కమిటీతో భేటీ, 22న సినిమాటోగ్రఫీ హెూం సెక్రటరీ జీవోకు ఓ డ్రాఫ్ట్ రూపొందించి, లా డిపార్ట్‌మెంట్‌కు పంపించటం, 23 లేదా 24న జీవో రావటం.. ఇదీ నేపథ్యం. మా మిత్రుడు, మంత్రి (గౌతమ్ రెడ్డి) మరణం కారణంగా ఆలస్యమైంది. మంచి మనిషిని కోల్పోయిన బాధలో మేం ఉంటే జీవో రావట్లేదంటూ కొందరు విమర్శిస్తున్నారు. చావును కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారు. అలాంటి వారిని ఏమనాలి?'' ''గౌతమ్‌రెడ్డి మరణించిన రోజు ఒకలా మాట్లాడిన వారు తర్వాత రోజు నుంచి మరో విధంగా మాట్లాడుతున్నారు. రాజకీయం కోసం దిగజారే చంద్రబాబులాంటి వారికి మనిషి విలువ తెలియదు. ఎవరు చనిపోయినా వారి శవాలతో రాజకీయం చేస్తుంటారాయన. గౌతమ్‌రెడ్డి మరణం కారణంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను వాయిదా వేసుకున్నవారు సినిమాను రెండు రోజులు పోస్ట్‌పోన్ చేసుకోలేరా? అలా జరగనప్పుడు ప్రస్తుతమున్న నిబంధనలే పరిగణనలోకి వస్తాయి. అంతెందుకు సినిమాను ఉచితంగా చూపిస్తామని అన్నారు కదా అలా చేయకుండా బ్లాక్‌లో టికెట్లు ఎందుకు విక్రయిస్తున్నారు. విడుదలవకముందే లోకేశ్ సినిమా బాగుంటుందని చెప్పుకొచ్చారు. సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నామన్నారు. మరి జూనియర్ ఎన్టీఆర్ సినిమా వస్తుంటే ఇలా ఎప్పుడైనా అన్నారా? పవన్ కల్యాణ్‌కు మాకూ వన్‌సైడ్ లవ్ ఉండదని చంద్రబాబు నాయుడు గారే చెప్పారు. ఇప్పుడేం ఏం చెబుతారు?'' అని ప్రశ్నించారు.

# దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ది ఎబిలిటీ పీపుల్ డాబాగార్డెన్స్ వారు విశాఖపట్నం గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ప్రత్యేకించి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు మరియు వికలాంగులకు (అనంతగిరి,చింతపల్లి, అల్లిపురం, గాజువాక, అరుకు, మారికవలస, రామటాకీస్ ఏరియాల నుండి వచ్చిన 10 మంది పిల్లలకు నాలుగు చక్రాల కుర్చీలు, యితర పరికరాలు, కృత్రిమ అవయవాలు 6 మంది వయస్సు మీద రోడ్డు ప్రమాదంలో వెన్నుపూస గాయపడినవాళ్లకు వారికి నడకకు ఉపయోగపడే వస్తువులు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిధిగా హాజరైన శ్రీ మన్మయ పాండబ్ , డిప్యూటీ జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, విశాఖపట్నం వారి చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా మన్మయ పాండబ్ గారు మాట్లాడుతూ ఎబిలిటీ పీపుల్ వారు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం కె.రాజేష్ కుమార్ మరియు కుటుంబ సభ్యుల సహాయంతో నలుగురు పిల్లలకు సహాయం చేశారు. శుక్రవారం జరిగిన సభలో ఒక మానసిక విలాంగురాలయిన అమ్మాయికి పుట్టిన రోజు వేడుక అందరి సమక్షంలో జరిపించడం జరిగింది. ప్రత్యేక కుర్చీలు, మాడ్యులర్ కిట్ కృత్రిమ అవయవాలు అవసరం గలవారు ఈ ఫోన్ నంబరుకు సంప్రదించగలరు 8500365736.

# సచివాలయ ఉద్యోగులకు యూనిఫారం పంపిణీ



హాజరైన గొలుగొండ జడ్పిటిసి గిరిబాబు ఎంపీపీ మణికుమారి

నర్సీపట్నం, (విజయభాను న్యూస్ ) : చీడి గుమ్మల పంచాయతీలో సచివాలయ సిబ్బందికి యూనిఫామ్స్ పంపిణీ చేసిన కార్యక్రమంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జెలపు మణికుమారి, సర్పంచ్ కాపారపు చినబ్బాయి, ఎంపీటీసీ అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలు, నిరుద్యోగుల పక్షపాతి అని పేర్కొన్నారు.

## 5వ అంతస్థు నుంచి ప్రమాదవశాత్తు పడి

# యువతి మృతి



జ్యోతిర్మయ మోనాలిసా (ఫైల్ ఫోటో)

భీమునిపట్నం : (విజయభాను న్యూస్) : 5 అంతస్థుల మేడపై నుండి పడి తీవ్ర గాయాలతో యువతి మృతి చెందిందనీ భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం రిటైర్డ్ ఉపాధ్యాయులు తొట్టుగల్లు వెంకటేశ్వర్లు తగరపువలస అనిట్స్ కాలేజ్ కు వెళ్ళే దారిలో అక్షర ఆర్కేడ్ 2 వ ఫ్లోర్, ఫ్లాట్ నంబర్ 204 లో నివాసం ఉంటున్నారు. కాగా ఈయన చిన్న కుమార్తె జ్యోతిర్మయ మోనాలిసా(18) రఘు కాలేజీలో బిఫార్మసీ పస్ట్ ఇయర్ చదువుతుంది. అయితే బట్టలు ఉతికి ఆరవేయడానికి 5వ అంతస్తుకి వెళ్ళి బట్టలు ఆరవేయగా ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే మృతి చెందిందనీ పోలీసులు చెప్పారు. భీమిలి ఎస్.ఐ సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ నాయకుల పరామర్శ



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం పితాచలం కితలోవ గ్రామంలో బిజెపి అరకు జిల్లా సెక్రటరీగా పని చేసిన కూడా నూకరాజు గత ఏడాది కోవిడ్‌తో మరణించారు. ఈ మధ్య ఎం.మాకవరం పంచాయతీ మాజీ సర్పంచ్ లోవరాజు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, సల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

## శ్రమదానంతో కాలువ తవ్వకం

మాకవరపాలెం : మండల కేంద్రమైన కొత్తవీధిలో స్థానికులు శ్రమదానంతో కాలువను తవ్వారు. గత కొంత కాలంగా అక్కడ వాడుక నీరు నిలిచిపోతోంది. దీంతో దోమల విజృంభణతో పాటు దుర్వాసన వెదజల్లేది. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేకపోవడంతో వారే స్వయంగా నడుం బిగించారు. తలో కొంత వేసుకొని కాలువ తవ్వడంతో పాటు దానిపై పలు చోట్ల సిమెంట్ పలకలు వేసుకున్నారు. ఇన్నాళ్లకు సమస్య పరిష్కారం కావడంతో అక్కడి వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


**IN THE HONOURABLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**

**Between: O.S.298/2012**

**Visakhapatnam Urban Development Authority, rep. by its Secretary, Sri Adapala Srinivasu ...Plaintiff**

**And**

**Sri Patharlagadda Ranga Rao (DIED) & others ... Defendants 2 to 5**

**To**

**Defendants 2 to 5**

**1) Smt. Patharlagadda Jaya Sree, w/o late Ranga Rao, aged about 48 years, Household duties, residing at Flat No.A10, Villa Royal apartments, Siripuram, Visakhapatnam.**

**2) Sri Patharlagadda Rama Krishna, S/o. late Ranga Rao, aged about 34 years, Business, residing at Flat No.A10, Villa Royal apartments, Siripuram, Visakhapatnam.**

**3) Sri Patharlagadda Soma Sekhar, S/o. late Ranga Rao, aged about 32 years, Business, residing at Flat No.A10, Villa Royal apartments, Siripuram, Visakhapatnam.**

**4) Sri Patharlagadda Bhaskara Durga Chakravarthi, S/o.late Ranga Rao, aged about 29 years, working as Asst.Administrative Officer, Gitam University, residing at D.No.50-53-2/2, Sai Ganapathi Nilayam, B.S.Layout, Visakhapatnam-3.**

The plaintiff filed the above suit for the reliefs mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that you all have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was plensed to direct substitute service of summons to you all by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you all are hereby directed to appear before the Honourable XI Addl. District Judge Court, Visakhapatnam on **03-03-2022 at 10.30 A.M** either in person or through an Advocate falling which the hearing will take place in your absence.

**(By order of the Hon'ble Court)**
**Tatavarthy Law Chambers (TLC)**
**T.V.S.K, KANAKA RAJU**
**M.A.S.PRABHA**
**Advocates**
**Visakhapatnam.**


# డాక్టర్ జహీర్ అహ్మద్‌కి ఘన సన్మానం



అక్కయ్యపాలెం : (విజయభాను న్యూస్) : రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాల సందర్భంగా, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సిఎంఎ జహీర్ అహ్మద్ దంపతులను, వివేకానంద సంస్థ వారు ఘనంగా సత్కరించడం జరిగింది. సంస్థ ఏర్పాటయిన దగ్గర్నుంచి డాక్టర్ వివేకానంద సంస్థ వారు నిర్వహిస్తున్న అన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, గౌరవ అధ్యక్షులుగా గా, సంస్థకు సహాయం అందిస్తూ వస్తున్నారు, అటువంటి సేవాతత్పరత గల డాక్టర్ దంపతులకు సన్మానం చేయడం సంస్థ వారు అదృష్టం గా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మసూద్ అహ్మద్, సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు, అగర్వాల్ గారు, దూడ. రాజు, ఉమ్మడి ఎల్లాజీ, భానోజీ రావు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# డా.ఎం.కె.బి.ఆర్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ గా డా.మానికిరెడ్డి



పాడేరు (విజయభాను న్యూస్) : డా,,ఎం.కె.బి.ఆర్ జూనియర్ కళాశాల అడ్వైజరి బోర్డ్ మెంబర్ గా ప్రముఖ సామాజిక సేవకుడు, శ్రీ మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డా,,మానికి రెడ్డి సత్యనారాయణ నియమితులయ్యారు. డా,,మానికి రెడ్డి సత్యనారాయణ గారు సమాజానికి చేస్తున్న నిస్వార్థమైన సేవలను గుర్తించి అడ్వైజరీ బోర్డ్ మెంబర్ గా నియమించామని, మానికి రెడ్డి గారు అడ్వైజరీ మెంబర్ గా ఒక సంవత్సరం పాటు కొనసాగుతారని కళాశాల చైర్మన్ డా,,ఎల్.మధు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డా,,మానికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలుపుతూ మెంబర్ గా అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమం





భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పదకం ఏడవ రోజు జాతీయ సేవా పదకం భీమిలి మండలంలోని తాళ్ళవలస, యాతపేట గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సి హెచ్ జ్యోతి, డాక్టర్ ఎస్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల అధ్యక్ష తన జరిగిన ముగింపు కార్యక్రమం శుక్రవారం జరి గింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి వాసురాజు మాట్లాడుతూ విద్యా ర్థులు ఒక లక్ష్యంను పెట్టుకుని లక్ష్యంను చేరుకోవ డానికి ప్రయత్నం చేయాలనీ చెప్పారు.చదువే కాకుండా ఆటపాటలలోను ముందుం డాలనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవరచు కోవాలని గ్రామం లోని ప్రజలకు ప్రభుత్వ పదకాల పట్ల అవ గాహన కలిపించాలని కోరారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ గురించి ఎన్నో విషయాలు ఈ ప్రోగ్రాం వలన తెలుసు కున్నారనీ తెలిపారు.అంతేకాకుండా విద్యార్థులు మంచినడవడిక అలవర్చుకోవాలనీ తెలిపారు. కార్యక్రమం లో తాళ్ళవలస ఉప సర్పంచ్ సింగపూర్ బుచ్చిరాజు మాట్లాడుతూ ఎలాంటి సహాయ సహకారాలైన అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ హరి, వైకాపా లీడర్ అప్పలనాయుడు, వార్డు మెంబర్ రమణ, గౌరీ శంకర్, ఎన్ ఎస్ఎ స్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.No. 157/2021 in O.S.No.1950/2014**

**Between :**

**Smt. Kolla Hymavathi ...Petitioner/Plaintiff**

**And:**

**Dendulouri Satyanarayana Raju and others ...Respondents/Defendants**

**NOTICE To**

**R3. Rahamuddin Sahed, Father's name not known to petitioner, aged about 56 years, Muslim, R/at D.No.5-58, Sattivanipalem Village, Hemlet of Narava, Pendurthi Mandal, Visakhapatnam.**

**R4. Kandregula Venkata Ramana, S/o. Ramunaidu, Hindu, aged about 50 years, R/at D.No.8-103, Sheelanagar, Visakhapatnam-12.**

Please take notice that the above I.A. is filed by the Petitioner/Plaintiff against the Respondents under order 9 Rule 9 and the above I.A. stands posted to 21-3-2022 for your appearance on that day at **10.30 A.M.** Your should appear either in person, or through an Advocate failing which the matter will be decided in your absence exparte.

**A.V.Suryanarayana**
**Advocate for Petitioner**
**D.No.49-33-37/3**
**Rama Krishna nagar,**
**Visakhapatnam-16.**
**Cell No: 9985026481.**



**In the Hon'ble Court of the Principal Junior Civil Judge at Beemunipatnam.**
**O.S.9/2019**

**Between :**

**వారాధి ధన కోటేశ్వరి ...వాది**

**And:**

**కోనాడా దమయంతి మరియు యితరులు ...ప్రతివాదులు**

**SUIT SUMMON**

**ప్రతివాది-3**
**దాసరి వెంకటలక్ష్మి, W/o. శ్రీనివాసరావు**
**డోర్ నెం. 6-271, మచ్చిలేశం గ్రామము,**
**శ్రీకూర్మం పోస్టు, గార మండలము,**
**శ్రీకాకుళం జిల్లా.**

యిందు మూలముగా తెలియజేయునది ఏమనగా యిందులో మూడవ ప్రతివాది అయిన మీ పై పై కోర్టు నందు వాజ్యము జరుగుచున్నది. ఆ వాజ్యము నెం **OS.9/2019** గా నమోదు అయి సదరు వాజ్యము నందు మీ హాజరుకై **తే: 08-03-2022ది నకు** వాయిదా అయి వున్నది. కావున పై కోర్టు వారి ఉత్తర్వులు మేరకు **తే: 08-03-2022దిన** సమయం ఉదయం **గం.10-30 ని॥లకు** మీరు గాని, మీ తరపున న్యాయవాది గాని పైన తెలిపిన కోర్టునకు హాజరు కావలసి యున్నది. హాజరు కాని యెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్పు చెప్పుదురని తెలియజేయడమయినది.

**(BY ORDERS OF THE HONOURABLE PJCJ, BML)**

**R.MADHU SUDHAN RAO**
**Advocate**
**Flat No: 501, Sampath Paradise**
**Sujathanagar, Visakhapatnam.**


# 27న పల్స్‌పోలియో



వైద్యాధికారిణి ప్రణతి

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఈ నెల 27న పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని కేడిపేట ప్రభుత్వ వైద్యాధికారి వాసిరెడ్డి ప్రణతి చెప్పారు. శుక్రవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.ఏడాది వయస్సు ఉన్న చిన్నారుల నుండి ఇంటర్ విద్యార్థుల వరకు నులుపురుగులు మందుకు పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలల్లో, ఇంటింటి వైద్యసిబ్బంది వచ్చి నులుపురుగులు మందులు ఇస్తారని వాటిని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

# పంచాయతీ కోఆర్డినేటర్‌ల నియామకాలకు 150 మంది హాజరు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండల కేంద్రంలో వెలుగు కార్యాలయ ఆవరణలో పంచాయతీ కోఆర్డినేటర్‌ల నియామకం కోసం శుక్రవారం నాడు 33 పంచాయతీ నుండి 150 మంది పైగా కోఆర్డినేటర్ ఇంటర్వ్యూలకు హాజరైనట్లు జిల్లా కోఆర్డినేటర్ జి.నాగమణి తెలిపారు. ఎంపికైన వారి వివరాలను 15 రోజుల పాటు లోపు వారికి తెలియ జేస్తామన్నారు. 1000 మందికి ఒక కోఆర్డినేటర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మేరీరోజ్, ఇన్‌చార్జ్ ఈఒపిఆర్‌డి బాల దొరతో పాటు స్థానిక సర్పంచ్ పిట్టా సింహాచలం, జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ కాశీ, బాబురావు, మండల కోఆర్డినేటర్ రమణబాబు, సతీష్ పాల్గొన్నారు.

## చీడిగుమ్మల గ్రామంలో

### సెంట్రింగ్, కాంక్రీట్ మిక్సర్ సభ్యుల వన భోజనాలు

గొలుగొండ (విజయభాను న్యూస్) : చీడిగుమ్మల గ్రామంలో వంటాకుల వారి వన భోజనాల ఆత్మీయ కలయిక సెంట్రింగ్, కాంక్రీట్ మిక్సర్ పనిలో సభ్యులుగా ఉన్న కుటుంబ సభ్యులందరూ గౌరవంగా జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, సర్పంచ్ కె.చినబ్బాయి, వైస్ సర్పంచ్ కె.సత్యనారాయణ, ఎంపిటిసి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయ సిబ్బందికి యూనిఫాం పంపిణీ

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం చీడి గుమ్మల పంచాయతీలో సచివాలయ సిబ్బందికి యూని ఫామ్స్‌ను శుక్రవారం గొలుగొండ జెడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపిపి గజ్జెలపు మణికుమారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాపారపు చినబ్బాయి, ఎంపీటీసీ అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సర్వే

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలంలో యూనిసెఫ్ ఆర్‌సిసి కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ వాలంటీర్లు మండలంలోని పలు గ్రామాల్లో కోవిడ్‌పై సర్వే కొనసాగిస్తున్నారు. కోవిడ్ సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాక్సినేషన్ వలన కలిగే ప్రయోజనాలపై ప్రజలకు వివరిస్తూనే కోవిడ్ సమయంలో ప్రజలు ఆర్థికంగా సామాజికంగా మానసికంగా పడిన ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే కోవిడ్ వ్యాక్సింగ్ తీసుకున్న తీసుకోవలసిన వారి వివరాలను సేకరిస్తున్నారు.

# విజయభాను సంపాదకీయం

## పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావెట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# ప్రపంచ ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల మేర పెరిగే అవకాశం

## గీతం వెబ్‌నార్‌లో సిఎస్ఐఆర్.శాస్త్రవేత్త

సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : కాలుష్య కారకాల కారణంగా 2023 సంవత్సరం నాటికి ప్రపంచ ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే అవకాశం ఉందని అలాగే 2100 సంవత్సరం నాటికి 36 శాతం మేరకు మంచు పర్వతాలు కరిగిపోతాయన్నది అంచనా అని కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సిఎస్ఐఆర్) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (నీరి) అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సాధన రాయలు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న సైన్స్ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం తేది 25-02-2022న జరిగిన వెబ్‌నార్‌లో అమె ప్రసంగించారు. పర్యావరణ కాలుష్యం కారణంగా 2006 నుంచి 2018 మధ్య సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా సముద్రమట్టాలు 3.69 మిల్లీమీటర్ల మేర పెరుగుతూ వచ్చాయని అమె వెల్లడించారు. కాలుష్య నియంత్రణకు భారత ప్రభుత్వం అన్ని విధాలుగా రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల 1.3 మిలియన్ హెక్టేర్ల మేర అడవులు అభివృద్ధి చెందాయని, సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తి 105 గిగా వాట్ల మేర వృద్ధి చెందిందన్నారు. అయితే హరిత సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. సౌరశక్తి ఉత్పాదనతో పాటు హైడ్రోజన్ ను సహితం శక్తి ఉత్పత్తి కోసం ఉపయోగించుకోవాలన్నారు. పండుగల సమయంలో ఉపయోగించే దీపావళి సామగ్రిలో ప్రమాదకర రసాయనాల వినియోగాన్ని నివారించడానికి 10 రకాల హరిత దీపావళి సామాగ్రి నమునాలను ప్రయోగశాలలో తాము అభివృద్ధి చేశామని వాటిని 850 ఫ్యాక్టరీలు ఉపయోగించనున్నాయని అమె వెల్లడించారు. వెబ్‌నార్‌కు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు, సైన్స్ వారోత్సవాల కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ అనిమా దధిచి, ప్రొఫెసర్ విజయరేఛల్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణకు ఆద్యులు భారతీయులు

## - సున్నా ఆవిష్కరణ నుంచి రామన్ ఎఫెక్ట్ వరకు మన ఆవిష్కరణలే



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : శాస్త్రీయ ఆవిష్కరణలకు ఆద్యులుగా భారతీయులు నిలుస్తారని ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్ అన్నారు. శుక్రవారం ఏయూలో నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవాలలో భాగంగా భారతీయ సనాతన ఆవిష్కరణలు అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సున్నా ఆవిష్కరణ బులియన్ ఆల్‌జీబ్రాకు, నేడు మనం వినియోగిస్తున్న కంప్యూటర్ల ఆవిర్భావానికి కారణమన్నారు. మనం నిత్యం వినియోగిస్తున్న యూఎస్‌బి ఆవిష్కర్త భారతీయుడేనన్నారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసి ఆరోగ్యాన్ని అందిస్తున్న ఘతన మన దేశానికే దక్కుతుందన్నారు. మార్కోనీ కంటే ముందుగానే రేడియో తరంగాల గురించి జగదీష్ చంద్రబోస్ నిరూపించారన్నారు. శస్త్రచికిత్సలు, కేటరాక్ట్ ఆపరేషన్లను సుశ్రుతుడు చేసి చూపారన్నారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ఎన్నో నూతన ఆవిష్కరణలకు నాందిగా నిలచిందన్నారు. మెడికల్ జెనిటిక్స్ అంశంపై డాక్టర్ అశ్విన్ దళాల్ ప్రసంగించారు. ప్రాచీన భారతీయ ఆయుర్వేవ వైద్యం వ్యక్తిని అనుసరించి వైద్యం చేసేవారన్నారు. నేటి ఆధునిక వైద్య విధానం ప్రతీ వ్యక్తికి ఒకే విధమైన ఔషధాన్ని ఇస్తోందని, ఇది ఎంతమాత్రం సరికాదన్నారు. భవిష్యత్తులో ప్రతీ వ్యక్తికి జీన్ సీక్వెన్సింగ్, ప్రోటీన్స్, మెటబాలిక్ డేటాతో కూడిన ఒక చిప్ రూపంలో సమాచారాన్ని పొందే అవకాశం కలుగుతుందన్నారు. దీని ఆధారంగా ఔషధాలు, చికిత్స అందించడం సాధ్యపడుతుందన్నారు. పర్సనలైజ్డ్ మెడిసిన్ దిశగా ఆధునిక వైద్య విధానం నడుస్తోందన్నారు. కోవిడ్ వైరస్‌ను గుర్తించడం, పరీక్షించే విధానాలు, తీవ్రత తదితర అంశాలపై విద్యార్థులకు వర్చువల్ విధానంలో అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య కె.వి రమణ మూర్తి, ఆచార్య జి.గిరిజా శంకర్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఏయూలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను పెద్దసంఖ్యలో నగరానికి చెందిన పాఠశాలల విద్యార్థులు సందర్శించారు.



# కవి సమయం

## 'వాత్సల్యం'

ఒళ్లు పులకరించేద
గుండె జల్దరించేద
నాడిచల్లబడేయద
కాళ్లు-చేతులు వణుకుచుండేద
అణువణువులో దాగి ఉన్న ప్రాణం
అరపాదాలకు ఏరేద
మాతా!.. పితా! మరణవార్త
పిడుగుపాటు అయ్యేద ...'ఒళ్లు'
నోరు మెదపకుండద
కన్నీళ్లు జారకుండద
కోళ్లన్ని కుప్పకూలిపోవద
పున్నమి నరకం నుండి తప్పించుటకై;
తలకోరవని-చితిని నిప్పంటించుటకై
చేతులేలా వచ్చెద
ఆ, హృదయం- ఎంత వికారం చెందేద
...'ఒళ్లు'
పకృతి వలయంలో
మాతృమూర్తుల ప్రాణాలను
హరించుకుపోయే యముడ్ని

ఏడి-ఎక్కడని రౌద్రం చెందెద
ఎంత దైవస్మరణ ఉండునో!
మాతా!...పితా వియోగం చెందేకా!
అంత దైవస్మరణను కోల్పోయద
ఆ, మతకను - మైమరిచేది
దశ దిశాలా! .. సంవత్సరికాలా
ఎన్నాళ్లు - ఎన్నేళ్లు!
ఏ మాతృమూర్తిని చూసి అమ్మా! అని
వాపోయద
ఏ పితృమూర్తుడి చూసి నాన్నా! అని
భ్రమపడియద
అస్తమించే, ఆశీరోరలపై
గుర్తు - మచ్చలు పెట్టాం
ఉదయ కిరణమై - మా ఉదరంలో
ఉదయిస్తే- మీ పేర్లు పెట్టుకుంటాం
...'ఒళ్లు'

... కవితా
రచన
యల్.సిద్ధు

# పంచాంగం

మాసం : మాఘ, తిథి : దశమి ఉ.9.07 మూల ఉ.9.18
ఉ.వ.7.48ల 9.18; సా.వ.6.15ల 7.44.

శనివారం
26-02-2022

a **మేషం** : విదేశీ వస్తువులు సేకరిస్తారు. నిరు ద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులు కలుసుకుంటారు. విందు, వినోద కార్యకలాపాలలో పాల్గొంటారు. అసాధ్యమనుకున్న పనులు సునాయసంగా పూర్తిచేస్తారు.

b **వృషభం** : ఉన్న విద్యా విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. కళలు, రాజకీయ , న్యాయ రంగాల, వారికి శుభప్రదం. రవాణా, ఎగుమతులు, దిగుమతులు, విదేశీ వ్యవహారాల రంగాల వారికి ప్రోత్సాహకరం.వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి.

c **మిథునం** : సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారికి ప్రోత్సామకరంగా ఉంటుంది. పై అధికారుల ప్రోత్సాహంతో లక్ష్య సాధనకు ప్రయత్నిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. ఆర్థిక లాభం.

d **కర్కాటకం** : రుణయత్నాలు మాత్రమే ముందుకు సాగుతాయి. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు.ఆర్థిక సంస్థలలో పనులు పూర్తి అగును. పెండింగ్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. చిన్న తరహా పరిశ్రమల్లో పనిచేసిన వారికి అధికారుల మన్నలనలు పొందుతారు. ప్రచార కార్యక్రమాలు కొనసాగుతాయి. కళారంగం వారికి లాభం.

e **సింహం** : స్నేహ బంధాలుల మెరుగుపడతాయి. పట్టుదలతో శ్రమించి లక్ష్యాలు సాధిస్తారు. స్నేహితుల అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకుంటారు. వాటి వలన సత్ఫలితాలు లభిస్తాయి. వ్యాపారస్థులకు లాభం. ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది.

f **కన్య** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసాన్ని కలిగిస్తుంది. బ్యాంకింగ్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఎవరికైనా ధన సహాయం చేసినా తిరిగిరాజాలదు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి గుర్తింపు లభిస్తుంది. చిన్నారుల, ఖరీదైన వస్తువుల కొనుగోలు విషయంలో ఖర్చులు అంచనాలను మించుతాయి. ఉమ్మడిగా చేసిన వ్యాపార లావాదేవీలు లాభసాటిగా ఉంటాయి.

g **తుల** : ప్రయాణాలు అనుకూలంఆ సాగును. విలువైన వస్తువులు కొంటారు. ఆరోగ్యం జాగ్రత్త. ఖర్చులు అధికంగా ఉంటాయి. దూర ప్రయానాలు కలిసివస్తాయి. పాత బాకీలు వసూలు అగును. ముఖ్య సమాచారం అందుతుంది. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు.

h **వృశ్చికం** : ఆర్థిక కుటుంబ విషయాలపట్ల దృష్టి సాగిస్తారు. బ్యాంకింగ్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. ఉద్యోగస్తులు అధికారులతో మాటపడకుండా తగిన జాగ్రత్త వహించండి. కొబ్బరి, పండ్లు, పూలు, పానియ వ్యాపారులకు కలిసివస్తుంది.

i **ధనుస్సు** : తొందరపాటుతనం వల్ల కుటుంబీకులు, అవతలి వారితో మాటపడవలసి వస్తుంది. స్త్రీలు వీలైనంత వరకు మితంగా సంభాషించడం మేలు. ఖర్చులు అధికమవుతాయి. హోటల్, తినుబండారాలు, బేకరీ పనివారులకు లాభదాయకంగా ఉంటుంది. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

j **మకరం** : సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారుకు మిశ్రమ ఫలితం. స్త్రీలకు కాళ్ళు, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొంటారు. వైద్య, ఇంజనీరింగ్ రంగంలోని వారికి ఏకాగ్రత ఎంతో ముఖ్యం, పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది.

k **కుంభం** : ఆరోగ్య విషయంలో జాగ్రత్త, ఔషధ సేవ చేస్తారు. కీళ్ల నొప్పులు ఉదర సంబంధిత వ్యాదులు మిమ్మల్ని కలవరపెడతాయి. ఖర్చులు అధికకం. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు సన్నిహితుల వలనలాభం.

L **మీనం** : గంతలో మీరు చేసిన కృషి ఫలిస్తుంది. రచనరంగంలో ఉన్నవారికి మంచి ప్రోత్సాహకరంగా ఉంటుంది. జాయింట్‌గా వ్యాపార సంస్థలు నడుపు వారికి లాభదాయకంగా ఉంటుంది. కాంట్రాక్టర్లకు నూతన అగ్రిమెంట్లు కలిసి వస్తాయి ఆర్థికంగా లాభం, ఆరోగ్యం జాగ్రత్త. మీ ఉన్నతిని చాటుకోవడం కోసం ధనం బాగా ఖర్చు చేస్తారు.

# అనంతగిరిలో ఈనెల 28న కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాట నిరాహార దీక్షను జయప్రదం చేయండి



అనంతగిరి (విజయభాను న్యూస్) : పోరాటాలతోనే గిరిజన సమస్య పరిష్కారం.! దశలవారీగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటాలు.!


గిరిజన ప్రజలు నిరుద్యోగ యువత, మహిళ ప్రజా సంఘాలు సంఘీభావం తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఈ దీక్షలో పాల్గొనాలి.! కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంచాడి కృష్ణ పిలుపు.అరకు నియోజకవర్గం.

అనంతగిరి మండలం తేది:- 25-02-2022 విశాఖ మన్యంలో గిరిజనుల సమస్యలపై దశల వారీగా.! "ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ శ్రీమతి పాచిపెంట శాంతకుమారి. అధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అనంతగిరి మండలం కేంద్రంలో ఫిబ్రవరి 28వ తారీకునకాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాట నిరాహారదీక్షను నిర్వహిస్తున్నమని, ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంచాడీ కృష్ణ శుక్రవారం స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ: 28-ఫిబ్రవరి-2022 (సోమవారం) అనంతగిరి మండల కేంద్రంలో గల భారత రాజ్యంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిరసన చేస్తూ లి"కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాట నిరహార దీక్ష "లి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.! ప్రభుత్వాలు మారుతున్నా గిరిజనుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ప్రధానంగా గిరిజనులకు ఉన్నత విద్య, వైద్యం, ఉపాధి అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు. చాలామంది గిరిజనులు పేదరికంతో ఉన్నత చదువులు చదవలేక మధ్యలోనే మానేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ఇటువంటి వారికి ఎటువంటి ఉపాధీ లేక నిరుద్యోగులుగా ఏజెన్సీలో వందలాది మంది కనిపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ప్రకటించాలి. 2, జిఓ ఎంఎస్ నెంబర్ 3ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని. 3, ఐటిడిఏ బెస్ట్ అవైలబుల్ స్కూల్ సీట్లను పున ప్రారంభించి కొనసాగించాలి. 4, ఐటీడీఏ పరిధిలో స్పెషల్ డిఎస్సి ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు నోటిఫికేషన్ విడుదల చేయాలని. లి5, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పటిష్టంగా అమలు చేయాలి.! 6,గిరిజన ప్రాంతాల్లో స్వయం ప్రతిపత్తి గల నూతన గిరిజన జిల్లాలను ప్రకటించాలి. 7, దముకు నుండి వాలసి వరకు, జీనపాడు నుండి పినకోట వరకు, తుమ్మనవలస నుండి గరుగుబిల్లి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.

8, మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతంలో రోడ్లు, కల్వర్టు, మంచినీరు సౌకర్యం కల్పించాలి. 9, హుకుంపేట మండలలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల బిల్లులు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిర్మించిన రోడ్లు ప్రహరీలు మరుగుదొడ్ల వంటి కాంటాక్ట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి. 10, అనంతగిరి మండల పరిధిలో ఎకో టూరిజం ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.అని వారు డిమాండ్ చేశారు.వీటిపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాట నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతున్నామని దీనికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు గిరిజన ప్రజలు నిరుద్యోగ యువకులు మహిళ ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ తమ మద్దతును తెలుపుతూ నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గోవాలని వారు పిలుపునిచ్చారు.రావాలి కాంగ్రెస్.! కావాలి కాంగ్రెస్.



*కంచరపాలెం ప్రాంతానికి చెందిన దండ. వరప్రసాద్ చెవికి సంబంధించిన వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నారు.ఇతను కుటుంబంతో సహా వచ్చి,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ని కలిసి సమస్యను తెలిపారు కె కె రాజు, ఇతనికి 'ఇయర్ కాక్లియార్ ఇంప్లాంట్ సర్జరీ' నిమిత్తం ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి 5,40,000 రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, 14 వ వార్డు కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు తదితరులు*

# సోలార్ మరమ్మతులు చేపట్టి
# గిరిజనులకు మంచినీరు కల్పించాలి



ఇంటింటికి జనసేన మాటలు, జనసేన మాజీ ఎంపీటీసీ సాయిబాబా, దురియా, గేమ్మిలి, సన్యాసిరావు.



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ పరిధిలో గల కొత్తవలస గ్రామంలో ఇంటింటికి జనసేన మాటలు తీసుకెళ్ళు భాగంగా శుక్రవారం జనసేన పార్టీ ఎక్స్ ఎం పి టి సి సాయిబాబా, దురియా. గేమ్మిలి, సన్యాసిరావు. రామ్ చందర్ తదితరుల ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి ముందుగా ను గ్రామస్తులతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు, గ్రామాల్లో సోలార్ మరమ్మతులు ఉన్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని జనసేన దృష్టికి తీసుకువచ్చారు, అనంతరం జనసేన మాజీ ఎంపిటిసి సాయిబాబా. సన్యాసి రావు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తూ సోలార్ మరమ్మతులు చేపట్టి గిరిజనులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం జనసేన మాటలు, సిద్ధాంతాలు క్లుప్తంగా గిరిజనులకు వివరించారు, అనంతరం మరమ్మతు లో ఉన్న సోలార్ ని పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జనసైనికులు మరియు గ్రామస్తులు, పాల్గొన్నారు.



# ఈ నెల 25, 26 తేదీల్లో
# సమాచార హక్కు చట్టం రాష్ట్ర మహాసభలు

గొలుగొండ (విజయభాను న్యూస్) : సమాచార హక్కు చట్టంపై ఈ నెల 25, 26 తేదీల్లో రాష్ట్ర స్థాయి మహాసభలో నిర్వహించనున్నట్లు సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి ఎస్.రాము అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశం విజయవాడ రైల్వే కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శర్మ, రాష్ట్ర కార్యదర్శి కెఎస్.నారాయణతో పాటు పలువురు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లాలోని సుమారు 25 మండలాల్లో అధ్యక్ష కార్యదర్శుల ను నిర్మించడం జరిగిందని ఈ సమావేశంనకు ఆయన అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆసక్తి కలవారు అందరూ కూడా హాజరుకావాలని ఆయన కోరారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి నప్పుడే ప్రతి ఒక్కరూ తమ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి ఆయనన్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ శాఖ అధికారుల నుండి సమాచారం తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందని ఆయనన్నారు.



ఎస్.రాము

సమాచార హక్కు చట్టం పేరుతో కొంతమంది వ్యక్తులు అధికారు లను మభ్యపెడుతున్నారని ఆయనన్నారు.

అధికారులను సమాచారం అడిగినప్పుడు తమ దగ్గర ఉన్న సమాచారం ఇవ్వాలి తప్ప అవినీతిని ప్రోత్సహించి నవద్దని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# తరగతికి లో మీటర్ చొప్పున విద్య నాభ్యసించడానికి
# కాలినడకతో విద్యార్థినిలు

అరకులోయ (విజయభాను న్యూస్) మండలంలోని. పంచాయితీ అమల గూడ చిన్నారులు విద్యను అభ్యసించడానికి తరగతి కో కిలోమీటర్ చొప్పున కాలినడకే శరణ్యం ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందు బాటులో నేరుగా గ్రామాల్లోనే చేరుతున్నాయి కానీ చిన్నారులు విద్యను అభ్యసించటానికి మాత్రం ఆమడ దూరం కాలినడక లోనే వెళ్ళటానికి తప్పలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు ప్రభుత్వంస్పందించి తమ గ్రామంలో పాఠశాల నియమించి చిన్నారుల భవిష్యత్తు నకు గుర్తించటం లేదని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్త పరిచారు. ప్రభుత్వం ఇప్పటికైనా త్వరిత గతిన స్పందించి చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుని నియమించాలని కోరుతున్నారు.



# నాగవంశ కులస్థుల అభివృద్ధికై పాటుపడదాం
## రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు అప్పలనాయుడు పిలుపు



విజయవాడ (విజయభాను న్యూస్) : గాంధీనగర్ లోగల హొటల్ గోల్డ్ న్ వే నందు నాగవంశం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బొడ్డు అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన నాగవంశం సంక్షేమ సంఘం కార్యవర్గవర్గకమిటి సమావేశం రాబొయే మూడు సంవత్సరాలకు గాను 35 మందితో కూడిన జిల్లా కార్యవర్గాన్ని, 19 మందితో కూడిన విజయవాడ నగర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కృష్ణాజిల్లా సంఘం నూతన అధ్యక్షులుగా మద్దిల.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తవిమ్మన.గణేష్,కోశాధికారిగా బెవర.రాము,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాళ్ళ.శ్రీను, ఉపాధ్యక్షులుగా హరి. జయ ప్రకాష్ నారాయణ, సహాయ కార్యదర్శిగా కాళ్ళ.ఈశ్వరరావు లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే విజయవాడ కమిటికి 19 మందితో నూతన కమిటిని ఎన్నిక చేస్తూ, విజయవాడ సంఘం నూతన అధ్యక్షులుగా తాలాడ సూర్య నారాయణ. ప్రధానకార్యదర్శిగా నామాల శంకర్ కాంతారావు,కోశాధికారిగా కాళ్ళ.వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా బొడ్డు అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కంటుభుక్త రామారావు, సహాయకార్యదర్శిగా గాడు.దుర్గారావు లును ఎన్నుకోవడం జరిగింది. ఈ సంధర్బంగా బొడ్డు అప్పలనాయుడు మాట్లాడుతూ నాగవంశం కులస్థుల అభివృద్ధి కొరకై నూతన కమిటిలు కృషి చేయాలని,విజయవాడ నగరంలో కళ్యాణ మండపం నిర్మాణానికి పాటుపడాలని పిలుపు నిచ్చారు.

# 18 వ రోజుకు కొనసాగుతున్న వీఆర్ఏలు




అరకులోయ (విజయభాను న్యూస్ ) : విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అరకులోయ తహసీల్దారు కార్యాలయం ఎదురుగా విఆర్.ఏ లు రిలే నిరాహారదీక్షలు 18 వ రోజు కొనసాగుతుంది.ఈ సందర్భంగా విఆర్.ఏలు సంఘం మండల అధ్యక్షులు అప్పారావు కార్యదర్శి బి కొండు మాట్లాడుతూ విఆర్ఎలకు 21 వేలు వేతనం చెల్లించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇచ్చిన డిఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించాలని,డిఏతో కూడిన వేతనం చెల్లించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ విఆర్ఎలుగా నియమించి ఆకుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క విఆర్ఎకు విఆర్వో ,వాచ్మెన్, ఆడిటర్ పదోన్నతి కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విఆర్ఎలకు వర్తింప చేయాలని, 65 సంవత్సరాలు దాటి చనిపోయిన విఆర్ఎల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ కార్యవర్గ సభ్యులు, వీఆర్ఏలు ఎస్.గుండు, కె .గోపన్న, కె. మొత్తి, కె.సరోజిని, తిమోతి, పైడితల్లి, రుక్మిణి,బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని
# తల్లితండ్రులుకు అప్పగించిన సిఐ జి.వి.రమణ



భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు భీమిలి సి ఐ జీ వి రమణ బాలుడి తండ్రి కి అప్పజెప్పారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం సాయంత్రం భీమిలి బీచ్ లోగుడివాడ ప్రాంతానికి చెందిన గురునాథ్(8) తగరపు వలస నడుచు కుంటూ వచ్చి,అక్కడ నుండి భీమిలి బీచ్ ప్రాంతానికి చేరుకున్నాడు. కాగా ఎంతసేపటికి అక్కడే ఉండడంతో స్థానికులు గమనించి ఈ బాలుడిని భీమిలి పోలీస్ స్టేషన్ లో ఉన్న సి.ఐ జి.వి రమణ కు అప్పగించారు.

దాంతో ఆ అబ్బాయి గురునాధ్,తండ్రి ఫోన్ నంబర్ ను స్పష్టత లేని మాటలతో చెప్పాడు. దాంతో గురునాధ్ తల్లి తండ్రులకు ఫోన్ చేసి బాలుడిని అప్పగించారు.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను బ్రహ్మశ్రీ నాగాభట్ల. కామేశ్వర శర్మ, చల్లపల్లి. ప్రసాద్ శర్మ,చిట్టెం. వాసు, ప్రయాగ. రాంబాబు, కూచిభట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదములు అందజేశారు.

# ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




పరవాడ (విజయభాను న్యూస్) : ఎన్టిపిసి సింహాద్రి తన సియస్ అర్ కార్యక్రమాల క్రింద 462 మంది లబ్ధిదారులకు కంటి శిబిరాన్ని నిర్వహిస్తుంది.ఎన్టీపిసి సింహాద్రి తన సియస్ అర్ -సిడి కార్యక్రమాల క్రింద, పరవాడ మరియు దాని చుట్టుపక్కల గ్రామాల నివాసితులకు నేత్ర సమస్యలను చేరవేసి వాటిని పరిష్కరించే లక్ష్యంతో శుక్రవారం పరవాడ కమ్యూనిటీ హాల్లో వన్ స్టాప్ స్పెషలైజ్డ్ ఐ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించింది. విశాఖపట్నం కేంద్రంగా పని చేస్తున్న శంకర్ ఫౌండేషన్ ఐ ఇన్స్టిట్యూట్తో కలిసి కంటి శిబిరాన్ని నిర్వహించారు. వెన్నెల పాలెం, గొర్లివానిపాలెం, పరవాడ, బీసీ కాలనీ పరవాడ, దేశపాత్రునిపాలెం, వాడచీపురుపల్లి, కలపాక, ఇ బోనంగి, ముత్యాలమ్మపాలెం, తానం, భర్ణికం తదితర 11 గ్రామాల ప్రజలు శిబిరంలో పాల్గొన్నారు.కంటి జబ్బులను సకాలంలో గుర్తించడం మరియు నయం చేయడం వల్ల చూపు కోల్పోకుండా నివారించడంతోపాటు, కంటి శిబిరాల నిర్వహణ గురించి సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్టీపీసి సమీపంలోని గ్రామాల్లో నేత్ర శిబిర నిర్వహణకు ముందు ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేసింది. కంటి శిబిరాన్ని శ్రీమతి ప్రారంభించారు. రుమా డి శర్మ, ఎజిఎమ్ (హెచ్ అర్ ) మరియు ప్రారంభ ప్రసంగంలో ఆమె లబ్ధిదారులకు స్వాగతం పలికారు మరియు సియస్ అర్ చొరవ కింద ఎన్టీపిసి అందిస్తున్న ప్రత్యేక సేవలను ఉపయోగించుకోవాలని వారిని కోరారు. ఎన్టీపిసీ ఎల్లప్పుడూ సమాజంపై శ్రద్ధ వహిస్తుందని మరియు ఎప్పటికప్పుడు అందుతున్న అభ్యర్థనల ఆధారంగా విద్య, ఆరోగ్యం, నీరు, మౌలిక సదుపాయాలు మొదలైన వాటిలో సమాజ అభివృద్ధి కార్యకలాపాలను చేపడుతుందని ఆమె పునరుద్ఘాటించారు. కె. హనుమాన్ ప్రసాద్, డిజిఎమ్ (హెచ్ అర్ ), కె.ప్రకాశ రావు, మేనజర్ (హెచ్ అర్ సియస్ అర్ ) మరియు చారు పాఠక్, ఎగ్జిక్యూటివ్ (సియస్ అర్ ) కూడా కంటి శిబిరంలో ఉన్నారు.

మొత్తం 462 మంది లబ్ధిదారులకు స్క్రీనింగ్ నిర్వహించబడింది మరియు 259 మందికి కళ్లద్దాలు సూచించబడ్డాయి మరియు అందించబడ్డాయి.

ఇంకా, క్యాటరాక్ట్ సర్జరీ కోసం 71 మంది లబ్ధిదారులను గుర్తించారు, ప్రత్యేక శస్త్రచికిత్స కోసం 11 మందిని గుర్తించారు. కంటి శిబిరంలో, ప్రతి రోగికి గ్లాకోమా పరీక్ష తర్వాత నేత్ర స్క్రీనింగ్ జరిగింది. డాక్టర్తో సంప్రదించి రోగులకు అవసరాన్ని బట్టి చికిత్స అందించారు.

# రక్షణ బడ్జెట్ నిధుల వ్యయ పర్యవేక్షణకు కమిటీ : రాజ్‌నాథ్



దిల్లీ: బడ్జెట్‌లో రక్షణ రంగానికి కేటాయించిన నిధుల వ్యయాన్ని పర్యవేక్షించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆయుధ కొనుగోళ్ల విభాగపు డైరెక్టర్ నేతృత్వంలో ఏర్పాటయ్యే ఈ కమిటీలో త్రివిధ దళాలకు చెందిన ప్రతినిధులు ఉంటారన్నారు. సకాలంలో నిధులన్నింటినీ వినియోగించుకునేలా వీరు ప్రణాళికలు రూపొందిస్తారన్నారు. రక్షణ ఎగుమతుల్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు తాజా బడ్జెట్ కేటాయింపులు దోహదం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన అన్ని వినతులు, సలహాలు, సూచనల్ని పరిగణనలోకి తీసుకున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. వాటిని అనుసరించి బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్ని ఎలా ఖర్చు చేయాలో ఓ కార్యాచరణను రూపొందించామన్నారు. వాటిని సకాలంలో అమలు చేసి భారత్ స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలు ప్రోత్సహించడంలో భాగంగా 2022-23లో మేక్-కింద కనీసం ఐదు ప్రాజెక్టులకు అనుమతి ఇస్తామని మంత్రి తెలిపారు. వీటికి కావాల్సిన నిధుల్లో 90 శాతం ప్రభుత్వమే భరిస్తుంది. అయితే, ప్రాజెక్టు పురోగతిని బట్టి దశలవారీగా నిధులను విడుదల చేస్తారు. ముఖ్యంగా ప్రైవేటు పరిశ్రమలు, అంకుర సంస్థలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు.

# రాబోయే 3రోజులు కీలకం

***ఉక్రెయిన్‌లోని తెలుగు విద్యార్థులతో చంద్రబాబు***



అమరావతి: ఉక్రెయిన్‌లోని తెలుగు విద్యార్థులతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు జూమ్ సమావేశం నిర్వహించి వారికి ధైర్యం చెప్పారు. తెలుగు విద్యార్థులంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదని సూచించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమయస్ఫూర్తితో వ్యవహరించటం ఎంతో కీలకమన్నారు. పాస్‌పోర్టు సహా ఇతర ఆధారాలు ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెదేపా ఎన్‌ఆర్‌ఐ సెల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిని సురక్షితంగా తీసుకొచ్చే బాధ్యత తీసుకుందని వెల్లడించారు. రాబోయే 2..3 రోజులు ఎంతో కీలకమన్న చంద్రబాబు.. పూర్తి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు ఎవరికీ లక్ష్యం కాదు కాబట్టి సురక్షితంగా ఉండొచ్చని భరోసా ఇచ్చారు. కేంద్ర విదేశాంగ మంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి విద్యార్థుల యోగక్షేమాల కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని చంద్రబాబు తెలిపారు.

**సరిహద్దుకు చేరుకునేందుకు వాహనాలు లేవు..**

ఉక్రెయిన్‌లో స్థానిక పరిస్థితులను విద్యార్థులు జూమ్ ద్వారా చంద్రబాబుకు వివరించారు. బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తే ప్రమాదకరంగా పరిస్థితులు ఉన్నాయని విద్యార్థులు వాపోయారు.

# ఈ నెల 28న గొన్నా ఇనిస్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో జాబ్ మేళా




పరవాడ (విజయభాను న్యూస్) : వికాస మరియు గొన్నాఇనిస్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సైన్స్ విశాఖపట్నం అధ్వర్యంలో ఈనెల 28వ తేధిన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఈ జాబ్ మేళాలో నిట్ ఐసీఐసిఐ బ్యాంక్ ,డెక్కన్ కమికల్స్ ,కోజెంట్ ఈసర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, హౌండాయ్ మోబీస్,బారత్ ఎఫ్ ఐహెచ్ లిమిటీడ్ మరియు కెఐఎంఎల్ సంస్థల్లో రిలేషన్ షిప్ మేనజర్, సినియర్ అఫీసర్ ,ట్రైనీ ప్రొడక్షన్ ,బిపిఒ, టెక్నిషిన్ ,ఫ్లోర్ అపరేషన్స్ మరియు మొబైల్ అసెంబ్లర్ ఉద్యోగాలుకు యస్ యస్ సి, ఇంటర్ , ఐటిఐ అల్ ట్రేడ్స్ డిగ్రీ,బిటెక్ కు చెందిన 35సంవత్సరాలు లోపు వారు అర్హులు అని తెలిపారు.పై ఉద్యోగులుకు నెలకు 12500నుండి 20000వరుకు ఉంటుంది అన్నారు.

అసక్తిగలవారు ఎవరైనా ఉంటే 28వతేధి ఉదయం 9గంటలుకు గొన్నా ఇన్ స్టిట్యూట్ లో హజరుకాగలరు అని కోరారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న రిటైర్డ్ డీజీపీ రవీంద్ర దివాన్



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం కేరళ రిటైర్డ్ డీజీపీ రవీంద్ర దివాన్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ప్రత్తిపాడు సిఐ.కిషోర్ బాబు,స్థానిక ఎస్సై అజయ్ బాబు,దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం,టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెయ్యల సత్యం పార్థివ దేహానికి ఘన నివాళి అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (విజయభాను న్యూస్) : ముంచంగిపుట్టు మండలం మారుమూల లక్ష్మీపురం పంచాయితి లక్ష్మీపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెయ్యల సత్యం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హుటాహుటీన మారుమూల ప్రాంతమైన లక్ష్మీపురం గ్రామంలో చేరుకుని రేయ్యల సత్యం పార్థివ దేహాన్ని ఘన నివాళి అర్పించి రెయ్యల సత్యం అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ కొద్ది సేపు మౌనం పాటించి సత్యం లేని లోటు తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవారని సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఏ సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కిలో బలరాం, టీడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడికటియ తిరుపతిరావు, వనబసింగి సర్పంచ్ లక్ష్మణ్, దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి,బాకురు సర్పంచ్ బాకురు వెంకట రమణ రాజు,అండిభ సర్పంచ్ తమర్ల సత్య నారాయణ, అరకు పార్లమెంట్ ఐటీ డీపి ప్రధాన కార్యదర్శి కూడ వెంకట రావు, మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు, టీడిపి అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కావెర్ల పద్మ, మండల టీడీపీ నాయ కులు నీలకంట్టపాత్రో,కృష్ణా, క్షేత్రపాలుడు,మురళి తదితరులు ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్ పాల్గొన్నారు.



# బొంకులదిబ్బయూత్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు




పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ ఇలవేల్పు పైడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా పరవాడ మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు (నాయుడుబాబు) జ్ఞాపకార్థం బొంకుల దిబ్బయూత్ వారి అద్వర్యంలో మండలస్థాయి క్రికెట్ పోటులునిర్వహిస్తున్నాము అని బొంకుల దిబ్బయూత్ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు 500 రూపాయాలు చెల్లించాలాని కోరారు. ఈపోటీలు గెలిపొందిన విజేతలుకు మొదటి బహుమతిగా ట్రోఫీ కప్ 10000 నగదు, ద్వీతీయ బహుమతిగా మెమొంటోం8000మరియు తృతీయ బహుమతిగా మెమొంటోం5000నగదు అంద జేయబడును అని కమిటీవారు తెలిపారు. ఈపోటీలో పాల్గోనదలిచినవారు బొంకులదిబ్బ సభ్యులును సంపద్రించాలాని కోరారు.

# దుడ్డు పాలెం లో పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

**- 83 పశువులకు వైద్యం - పాడి పశువుల గర్భ కోశ వ్యాధులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలి - అడ్డూరు పశువైద్యాధికారిణి ఏ.అరుణకిరణ్**

చోడవరం (విజయభాను న్యూస్) : మండలంలోని దుడ్డు పాలెం గ్రామంలో అడ్డూరు పశువైద్యాధికారి ఏ.అరుణ కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 83 పశువులకు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో 51 పాడి పశువుల గర్భ కోశ వ్యాధులకు చికిత్స అందించడంతో పాటు, 22 పేయిలకు నట్ట నివారణ మందుల పంపిణీ, మరో 10 పశువులకు ఇతర అనారోగ్య సమస్యల కు వైద్యం అందించారు. అంతకు ముందు పాడి రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ముఖ్యంగా పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రావడం వలన చూడి కట్టక రైతులు నష్టపోతారని, సకాలంలో వాటిని గుర్తించి చికిత్స అందించడం ద్వారా సమస్యలు పరిశీలించవచ్చు అన్నారు. అలాగే వేసవి లో పశువులకు దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, ఎండ బారిన పడకుండా పశువులను నీడలో కట్టాలన్నారు. ఋతువులను బట్టి పశువులకు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సమస్యను అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో దుడ్డుపాలెం, రాయపరాజుపేట సచివాలయ పశు వైద్య సిబ్బంది టి సత్య వేణి, పి వి ఎం నాయుడు, ప్రయోగశాల ల్యాబ్ టెక్నీషియన్ ధన లతా అటెండర్ జయ తదితరులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కొర్రా రామలక్ష్మి దంపతులకు పాఠశాల ఉపాధ్యాయులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం




అనంతగిరి (విజయభాను న్యూస్) అనంతగిరి మండలం బొర్రా. ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది . రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు. కొర్రా రామలక్ష్మి దంపతులకు. పాఠశాల ఉపాధ్యాయులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్టి కమిషన్ మెంబర్ కు పాఠశాల ఆవరణంలో ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానం చేశారు అనంతరం ఆమె విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె విద్యార్థులకు కోరారు అంతేకాకుండా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు. పెన్నులు. పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుడు పి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు. కె అరుణ కుమారి. మార్కెటింగ్ డైరెక్టర్. డి.పార్వతి. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది . స్థానిక వైసిపి నాయకులు శెట్టి.నగేష్. బద్రి తదితరులు పాల్గొన్నారు,

# వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో గోవిందరావు



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

గొలుగొండ (విజయభాను న్యూస్): గొలుగొండ మండలం చీడిగుమ్మలలో రైతు భరోసా కేంద్రం నిర్మిస్తున్న వివాదాస్పద స్థలాన్ని గురువారం నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు పరిశీలించారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రం నిర్మిస్తున్న స్థలం రహదారులు భవనాల శాఖకు చెందిందని, అక్కడ కట్టడాల నిర్మించకూడదని స్థానిక టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కామిరెడ్డి గోవింద గతంలో కోర్టును ఆశ్రయించడం జరిగింది. దీనిపై గురువారం గ్రామంలో ఆర్అండ్‌బి డిఇ వేణుగోపాల్, ఆర్డీవో గోవిందరావులు ఫిర్యాదుదారుడు గోవిందు సమక్షంలో కేంద్ర స్థలాన్ని అధికారులతో సర్వే చేయించారు. అనంతరం ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆర్అండ్‌బి రహదారి విస్తరణ చేసినప్పటికీ కేంద్రం నిర్వహిస్తున్న స్థలానికి ఇబ్బంది రాదని సర్వేలో తేలిందన్నారు. పూర్వకాలంలో రోడ్డు ఉన్న ప్రాంతం కావడంతో ఈ స్థలం రహదారులు భవనాల శాఖకు చెందిన కాకపోతే వృధాగా ఉన్న స్థలం కావున ఇందులో ప్రభుత్వం అవసరమైన భవనాల నిర్మించుకున్న ఇబ్బంది లేదని ఆయనన్నారు. ఈ రోజు నిర్వహించిన సర్వేకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ పంపిస్తామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఇ ప్రసాద్, జెడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, సర్వేయర్ చిన్నబాబు, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 9,10 తేదీలలో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక రెల్లివీదిలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవాలు వచ్చే నెల 9,10 తేదీలలో ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వెరుపండా శేఖర్ తెలిపారు. 9న తోలేళ్ళ ఉత్సవం,10న అనుపు ఉత్సవాలు,దర్శనాలు జరుగుననీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కరోనా నిబంధనలు అనుసరించి మూడు అడుగుల దూరం పాటించి, మాస్కులు తప్పనిసరిగా ధరించాలనీ తెలిపారు.

# భావితరాలవారికి ఆరోగ్యకర వాతవరణం కల్పించాలి

## - నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు




సీతమ్మధార (విజయభాను న్యూస్): రానున్న రోజుల్లో బావితరాలవారికి ఆరోగ్య కర వాతవరణం కల్పించే బాద్యత ప్రజలందరిపై ఉందని అధిశగా ప్రజలు కృషి చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమాన్ని కెకె.రాజు ప్రారంభించారు. ఈమేరకు జీవీఎంసీ 14, 44 వ వార్డు లలో స్థానిక ప్రజలకు మూడు రకాల డస్ట్ బిన్ లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేసారు.డస్ట్ బిన్ లను ఏవిధంగా వినియోగించాలో వివరించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ కలుష్య కోరల నుండి పర్యవరణాన్ని రక్షించేందుకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు విశాఖలో 98 వార్డులకు సంబందించి ప్రజలను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇంట్లో వ్యర్ధాలను వేరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జీవీఎంసీ ఆధ్వర్యంలో ప్రజలకు మూడు రకాల డస్ట్ బిన్ లను అందజేయడం జరుగుతుందన్నారు. జీవీఎంసీ నేతృత్వంలో విడిగా సేకరించిన వ్యర్ధాలను నగరానికి దూరంగ ట్రీట్మెంట్ పద్దతి ద్వార నిర్వీర్యం చేయడం జరుగుతుందన్నారు.ప్రజలకు సంపుర్ణ ఆరోగ్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు కార్యక్రమంలో బాగస్వాములు కావలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,14వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు,లంకా భాస్కర్,గోపి,రాంబాబు,రాజు,హీర,షోఫియా భేగం,సానిటరీ ఇన్స్పెక్టర్, క్రాంతి కుమార్,పాండు రంగారావు,సచివాలయం సిబ్బంది కిరణ్మయి,రాజేష్,కోలని పెద్దలు,పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింహాగిరి వర్తక సంఘం అధ్యక్షులుగా బంటుబిల్లి మహేష్

## - ఉపాధ్యక్షులుగా సాన బోయిన రాజు
## - వర్తక సంఘం అభివృద్ధికి కృషి చేస్తాను : మహేష్



సింహాచలం ( విజయభాను న్యూస్): సింహగిరి కొండపై అప్పన్న భక్తులకు అందుబాటులో వున్న దుకాణ సముదాయాల అభివృద్ధికి కృషి చేస్తానని, దేవస్థానం అధికారులకు , వ్యాపారులకు మధ్య వారధిగా వుంటూ సమస్యల పరిష్కారం కు చొరవ తీసు కుంటా నని వర్తక సంఘం నూతన అద్యక్షలు బంటు బిల్లి మహేశ్వర రావు పేర్కొన్నారు.శుక్రవారం కొండపైన వర్తక సంఘం సమావేశం నిర్వహించారు. వర్తక సంఘం సీనియర్ నాయకులు కస్తూరి సత్తిబాబు.బలిరెడ్డి అప్పలరాజు లు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సభ్యులంతా ఏక గ్రీవంగ బంటు బి ల్లి మహేష్, సానాబోయిన పైడి రాజు లను ఎన్నుకున్నారు. అనంతరం వీరంతా నూతన నాయకులను సత్కరించారు.

ప్రస్తుతానికి అధ్యక్ష , ఉపాధ్యక్షులు ను మాత్రమే ఎన్నుకున్నామని, త్వరలో పూర్తి స్థాయిలో కార్యదర్శి, కోశాధికారి, కామిటి ఇతర సభ్యులను ఎన్ను కుంటామని అధ్యక్షలు బంటు బిల్లి మహేష్ చెప్పారు. వర్తక సంఘం సభ్యులంతా ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని ఉపాధ్యక్షులు సానబోయిన పైడి రాజు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు దొంతల శంకర్, సానబోయిన శివ. M. ప్రసాద్, గుద్దే వరాల రావు ch. వీరయ్య చౌదరి m. రాజు , సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వంలో 62 లక్షల మందికి పెన్షన్లు

## - పెట్రోల్, డీజిల్‌పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాలి
## - దొంగే దొంగని అరవడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు
## - ఉక్రెయిన్ బాధితులకోసం 24/7 హెల్ప్ లైన్
## - ఉక్రెయిన్ బాదితులకు అన్నివిధాలా అండగా రాష్ట ప్రభుత్వం
## - టెలీమెడిసిన్ సేవల్లో దేశంలోనే ఏపి టాప్
## - ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చంద్రబాబు హయాంలో వృద్ధాప్య పింఛన్లపై ఖర్చు పెట్టింది నెలకు రూ. 400 మాత్రమేనని, ఇచ్చిన పెన్షన్లు 39 లక్షలని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అదికారంలోని వచ్చిన తరువాత 62 లక్షల మందిని పెన్షన్ పరిధిలోకి తెచ్చారని, ప్రతినెల వారికి 1570 కోట్లు అందజేస్తున్నారని అన్నారు. పెన్షన్ 2500 అయిందని,పెన్షన్ దారులు సంతోషంగానే ఉన్నా చంద్రబాబు మాత్రం ఏడుపు ఆపడం లేదని అన్నారు.

చంద్రబాబు సుపారీ మీడియా ఏ స్థాయికి దిగజారిందంటే సిఎం జగన్ అజాగ్రత్త వల్ల బంగాళాఖాతం వంద కిలోమీటర్లు ముందుకొచ్చిందని ప్రచారం చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. విలువలు, వాస్తవాలతో సంబంధం లేని బ్రతుకులు వారివని అన్నారు. ప్రజలు విజ్ఞులని, పచ్చ బ్యాచ్ నీచపు కుతంత్రాలను పసిగడుతూనే ఉన్నారని అన్నారు. చంద్రబాబు సర్పంచుల సదస్సు పెట్టింది ప్రభుత్వాన్ని ఎలా బ్లాక్ మెయిల్ చేయొచ్చో నేర్పించడానికా అని ప్రశ్నించారు, తెదేపా హయాంలో ఉపాధి హామీ పనులలో జరిగిన దోపిడీ వివరాలు కేంద్రం దగ్గర ఉన్నాయని అన్నారు. దొంగే దొంగ అని అరవడం వారికి కొత్తేమీకాదని, 'నరేగా'లో 7 వేల కోట్ల అవినీతి జరిగితే ఎందుకు పిర్యాదు చేయలేదని ప్రశ్నించారు.

మచిలీపట్నానికి చెందిన వార్డు వాలంటీర్ మారేడు కోటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందితే పెద్ద మనసుతో కుటుంబ సభ్యులు ముందుకువచ్చి అతని అవయవాలు దానం చేసి 8 మందికి కొత్త జీవితం ప్రసాదించడం అత్యంత స్పూర్తిదాయకమని, అన్నారు. కోటీశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని సూర్తిదాయకంగా నిలిచిన అతని కుటుంభ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగినందున ప్రభుత్వ రంగ ఇంధన సంస్థలను కాపాడేందుకు పెట్రోల్ మరియు డీజిల్‌పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీలను తగ్గించాలని కేంద్ర ప్రబుత్వాన్ని అభ్యర్థిస్తున్నానని అన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రబుత్వం దేశీయ ఉత్పత్తిని కూడా ప్రోత్సహించాలని కోరారు.

ఉక్రెయిన్‌లోని భారతీయుల భద్రత కోసం చేపట్టిన పలు నిర్ణయాత్మక చర్యలలో బాగంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ 24 గంటల హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమైన చర్యని అన్నారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారత పౌరులు ఎంబసీ ఫోన్ & ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్‌లను సంప్రదించాల్సిందిగా కోరుతున్నానని అన్నారు.

టెలీ మెడిసిన్ సేవల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందువరుసలో నిలిచిందని, టెలీ మెడిసిన్ సేవలు ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు దేశ వ్యాప్తంగా 2,43,00,635 కన్సల్టేషన్లు నమోదు కాగా ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండే రికార్డు స్థాయిలో 42 శాతం అంటే 1,02,03,821 కన్సల్టేషన్లు నమోదయ్యాయని అన్నారు. రాష్టంలో రోజుకు 75,000 వరకూ కన్సల్టేషన్లు జరుగుతున్నాయని అన్నారు. సహకార బ్యాంకులు మన బ్యాంకులని వాటిని కాపాడుకోవడం మన బాధ్యతని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బ్యాంకింగ్ కార్యకలాపాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా సాగాలని, ఆ మేరకు పీఏసీఎస్లను మ్యాపింగ్ చేసి వాటి కింద వచ్చే ఆర్బీకేలను నిర్ణయించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. సీఎం అయ్యాకే మళ్ళీ సభలో అడుగుపెడతా అంటూ జయలలిత స్టైల్లో శపథాలు చేసిన చంద్రబాబు ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలా, వద్దా అంటూ సమీక్షలు చేపట్టడం అతని మానసిక. స్థితికి అద్దం పడుతుందని అన్నారు. ఏడు పదులు దాటిన వయసులో ఈ ఉత్తుత్తి శపథాలు అవసరమా బాబూ అని అన్నారు. ఇకపై బాబుకు అతని పార్టీకి ఆ అవసరమే రాదని జనమే వారిని అసెంబ్లీ నుంచి బహిష్కరిస్తారని అన్నారు.

విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ పాఠశాలను సందర్శించడం ఒక అద్భుతమైన అనుభవమని అన్నారు. ఈ మేరకు శుక్రవారం సైనిక్ స్కూల్ ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులను అత్యుత్తమ రీతిలో తీర్చిదిద్దుతున్నారని అన్నారు. విద్యార్థులతో మాట్లాడిన అనంతరం భారతదేశ భవిష్యత్తు ఎంతో ప్రతిభావంతులైన వ్యక్తుల చేతుల్లోనే ఉంటుందన్న నా విశ్వాసాన్ని రెట్టింపు అయ్యిందని అన్నారు.

ఉక్రెయిన్లో చిక్కుకున్న ఏపీ విద్యార్థులను స్వదేశానికి తీసుకొచ్చేందుకు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు అప్పగించిందని అన్నారు. ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ మంత్రికి సీఎం జగన్ లేఖ వ్రాయడం జరిగిందని అన్నారు.

విదేశాంగ శాఖతో చర్చలు జరిపేందుకు ప్రత్యేక అధికారుల నియమించడం జరిగిందని.అన్నారు.

**అత్యవసర సాయానికి-0863-2340678, 91 8500027678 నంబర్లకు సంప్రదించాలని కోరారు.**

# ఉక్రెయిన్ లో చిక్కుకున్న విద్యార్థుల తల్లి దండ్రులు భయపడాల్సిన అవసరం లేదు

## - ఎంపీ విజయసాయిరెడ్డి హామీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ): ఉక్రెయిన్ లో చిక్కుకున్న విశాఖకు చెందిన విద్యార్థులను సురక్షితంగా తిరిగి రప్పించాలని సర్క్యూట్ హౌస్ లో.రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని శుక్రవారం కలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థులతోనూ, ఎంబసీతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ వ్రాయడంతో పాటు ఫోన్ చేసి విద్యార్థులను సురక్షితంగా రప్పించాలని కోరడం కూడా జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఈ విషయంపై స్పష్టమైన హామీ కూడా లభించిందని అన్నారు. తల్లి దండ్రులు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఎంపీని కలిసిన వారిలో సబ్బవరంకి చెందిన తరుణ్ తండ్రి శ్రీనివాస్, పెందుర్తికి.చెందిన యోగేష్ తల్లి ఆశాజ్యోతి, రాంపురంకి చెందిన శ్రీజ తండ్రి అర్జున్ రెడ్డి ఉన్నారు.

# పేదల భూముల జోలికొస్తే ఉద్యమమే







అనంతగిరి (విజయభాను న్యూస్) : పేదల భూముల జోలికొస్తే ఉద్యమం తప్పదని జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు అన్నారు. మండలంలో గల గరుగుబిల్లి, పంచాయతీ సింగవరం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన రైతులు పూర్వం నుంచి సాగుచేస్తున్న సుమారు 100 ఎకరాల భూమిని కొందరు భూ భకాసురులు కబ్జా చేయటానికి చూస్తున్నారని గిరిజనులు గంగరాజు దృష్టి కి తీసుకు రాగా గంగరాజు దీనిపై స్పందిస్తూ అవసరం అయితే ఉద్యమం చేపడతామని ఆయన చెప్పారు. రైతులతో కలిసి భూములను పరిశీలించారు. జమిందార్ పేరులు చెప్పి గిరిజన రైతుల భూములు లాక్కో వడానికి ప్రయత్నం చేస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో నాయకులు నాగులు, సుబ్బారావు, దేవన్న , జమ్మన్నదొర, స్థానిక ప్రజలు జమ్మన్నదొర, పోతందొర, సురేష్, కెళాయి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు..

# గీతంలో ప్రపంచ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డుల పోటీ

## వివరాలు వెల్లడించిన ఆంధ్రప్రదేశ్ ఇఓ కార్యవర్గం




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : వినూత్న ఆలోచనలు పెట్టుబడిగా పెట్టి స్వయంగా వ్యాపార రంగంలోకి ప్రవేశించ దలచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ) ఆంధ్రప్రదేశ్ శాఖ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా గ్లోబల్ స్టూడెంట్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డ్ పేరిట జాతీయ స్థాయి పోటీలను నిర్వహింస్తోందని ఇఓ అధ్యక్షురాలు, ప్రముఖ తెలుగు పాప్‌సింగర్, ఔత్సాహిక పారిశ్రామిక వేత్త స్మిత తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు, ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ) ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యనిర్వాహక సభ్యుడు ఎమ్.శ్రీభరత్, గీతం ఇన్నోవేషన్ విభాగం డైరక్టర్ ఎన్.కృష్ణతో కలసి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ)కు చెందిన దేశంలోని 14 శాఖల నుంచి 28 మంది విద్యార్థులు ఈ ఏడాది గ్లోబల్ స్టూడెంట్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అవార్డ్ కోసం పోటీ పడుతున్నారని ఇఓ అధ్యక్షురాలు స్మిత తెలిపారు.

పేరుపొందిన 20 మంది ప్రారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారని గీతంలో జరిగే పోటీల ద్వారా 7 గురు విద్యార్థులను ఎంపిక చేసి వారికి నగదు బహుమతితో పాటు ప్రపంచ స్థాయి పోటీలలో పాల్గొనేలా సహకారం అందిస్తామన్నారు. గీతం పోటీల ద్వారా ఎంపిక చేసిన అవార్డ్ గ్రహీతలను త్వరలో అమెరికాలోని వాషింగ్‌టన్ డిసిలో జరిగే ప్రపంచ పోటీలకు పంపుతామన్నారు. అమెరికాలో జరిగే పోటీలలో 61 దేశాలకు చెందిన దాదాపు 1700 మంది విద్యార్థులతో తాము జాతీయ స్థాయిలో ఎంపిక చేసిన విద్యార్థులు పోటీ పడతారని ఆమె వివరించారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ) ఆంధ్రప్రదేశ్ శాఖ 35 మంది యువ పారిశ్రామిక వేత్తలతో పనిచేస్తోందని, విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి మార్గదర్శకం చేస్తోందన్నారు. సరికొత్త ఆలోచనలతో ముందుకు వచ్చిన విద్యార్థులందరికి తమ ఆలోచనలను వ్యాపారంగా ఏ విధంగా మలచుకోవాలో నిపుణులతో "బూట్ క్యాంప్" ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గీతం విద్యార్థులను ఉద్యోగాలు సృష్టించే కొత్తతరం పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేకంగా స్టార్టప్ గ్రాంట్ కింద నిధులను అందించే ఆలోచనలో ఉన్నామన్నారు. ఈ సందర్భంగా డ్రోన్‌ల సహాయంతో పంటలపై పురుగుల మందు చల్లే పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసిన ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ విద్యార్థి గోపీరాజాను గుర్తించి ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఎలా ప్రోత్సహించింది ఆయన వివరించారు. విలేఖర్ల సమావేశంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఇఓ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

# 5 లక్షల 40 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన వి.విజయ సాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): గవర్నర్ బంగ్లాలో రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి అందజేశారు. కంచరపాలెం ప్రాంతానికి చెందిన దండ.వరప్రసాద్ చెవికి సంబందించిన వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నారు.ఇతను కుటుంబంతో సహా వచ్చి,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుని కలిసి సమస్యను తెలిపారు కె కె రాజు ఇతనికి 'ఇయర్ కాక్లియార్ ఇంప్లాంట్ సర్జరీ' నిమిత్తం ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి 5,40,000 రూపాయలు మంజూరు చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు.

# కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు సీఎం జగన్ ఫోన్

తాడేపల్లి: ఉక్రెయిన్‌లో ఉన్న తెలుగు వారిని క్షేమంగా తీసు కొచ్చేలా చర్యలు తీసుకోవాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు ఇప్పటికే లేఖ రాసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ఆయనకు ఫోన్ చేశారు. ఉక్రెయిన్‌లో చిక్కుకు పోయిన తెలుగు విద్యార్థులను క్షేమంగా తీసుకురావడంపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ మేరకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోందని జైశంకర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న విద్యార్థులను ముందుగా పక్కదేశాలకు తరలించి అక్కడ నుంచి ప్రత్యేక విమానాల ద్వారా చర్యలు తీసుకొచ్చే దిశగా ముమ్మర చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా.. జైశంకర్‌కు ఫోన్ చేసే ముందు ఉక్రెయిన్‌లో చిక్కుకున్న తెలుగువారిని భద్రంగా రప్పించడంపై సీఎం వైఎస్ జగన్ ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉన్నతస్థాయి సమావేశంలో సీఎస్, సీఎంఓ అధికారులు, సలహాదారు జితేష్ శర్మ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఇప్పటివరకూ తీసుకున్న చర్యలను అధికారులు సీఎంకు వివరించారు.

# స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన చైర్‌పర్సన్





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జరిగింది. స్టాండింగ్ కమిటీ అజెండాలో మొత్తం 21 అంశాలు, 4 టేబుల్ అజెండాలతో కలిపి మొత్తం 25 అంశాలను పొందుపరిచారు. వీటిలో వాయుదాపడిన అజెండాలోని అంశాలు 2, 9 నుండి 18 వరకు కాగా, టేబుల్ అజెండాలోని రెండవ అంశం వాయుదాపడిందని, మిగిలిన అంశాలన్నీ ఆమోదం తెలుపబడ్డాయని జివిఎంసి కార్యదర్శి ఎం.వి.డి. ఫణిరాం తెలిపారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు, అదనపు కమిషనర్ ఎ. వి. రమణి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య, డి.ఇ.ఒ. శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ ప్రభాకర్, పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి, అందరు జోనల్ కమిషనర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.


# నీటి వనరుల నిర్వహణకు సాంకేతిక తోడ్పాటు అవసరం

## - ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నీటి వనరుల నిర్వహణలో సాంకతేకత తోడ్పాటు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ జియోఫిజిక్స్ విభాగంలో నిర్వహిస్తున్న 'చేంజింగ్ క్లైమేట్ అండ్ ఎక్స్ట్రీమ్ హైడ్రాలాజికల్ ఈవెంట్స్' సదస్సును ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమీకృత నీటి యాజమాన్య నిర్వహణకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐసిటి, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వంటి సాంకేతికతలను మిళితం చేస్తూ పనిచేయాలన్నారు. భారత దేశం వ్యవసాయ ఆధారిత దేశమని, ఇక్కడ నీటి వనరులు అధికంగా అవసరం ఏర్పడతాయన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సమర్ధవంతంగా నీటి నిర్వహణ చేయడం, వ్యర్థజలాలను సైతం శుద్ధి చేసి పునర్వినియోగం చేయడం ఎంతో అవసరమన్నారు.

సిఎస్ఐఆర్-ఎన్‌జిఆర్ఐ హైదరాబాద్ సంచాలకులు డాక్టర్ వి.ఎం తివారి మాట్లాడుతూ తుఫానులు, కరువు, వర్షపాతం తెలిపే హైడ్రోలాజికల్ సమాచారాన్ని మరింత ఖచ్చితంగా, సమర్ధవంతంగా అందించడం అవసరమన్నారు. దేశ జీడీపీలో 16 శాతం వ్యవసాయ రంగం నుంచి వస్తోందని, దీనికి తగిన నీటి వనరులు అందించడం ఎంతో అవసరమన్నారు. సముద్రమట్టం ఒక సెంటీమీటరు పెరిగినా కిలోమీటర్ల మేర సముద్ర జలాలు తీర ప్రాంత భూభాగంలోనికి చొచ్చుకురావడం జరుగుతుందన్నారు. 2040 నాటికి దేశంలోని 40 శాతం జనాభాకు నాణ్యమైన త్రాగునీరు లభించని పరిస్థితి ఎదురవుతుందని గణాంకాలు తెలియజేస్తున్నాయని, ఇవి ఎంతో ప్రభావాన్ని చూపుతాయన్నారు.

కార్యక్రమంలో ఆసోసియేషన్ ఆఫ్ హైడ్రాలసిస్ ఆఫ్ ఇండియా అద్యక్షులు ఆచార్య రాజేంద్ర ప్రసాద్, సదస్సు కన్వీనర్ ఆచార్య సి.వి నాయుడు, ఆచార్య



ఎన్.వి.బి.ఎస్.ఎస్ ప్రసాద్, ఆచార్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతాలలో పర్యటించిన జివిఎంసి కమిషనర్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పారిశ్రామిక ప్రాంతమైన జోన్-5 నందు 59, 63 వార్డులలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ పర్యటించారు. శుక్రవారం ఆయన ములగాడ, హనుమాన్ నగర్, నెహ్రూ నగర్, కొత్త నక్కవానిపాలెం, కాకర్లలోవ, చింతలోవ, క్రాంతి నగర్ తదితర ప్రాంతాలలో ఆయా వార్డు కార్పొరేటర్లు పి. పూర్ణశ్రీ, జి. పోలిపల్లి తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వార్డులలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మెరుగైన ర్యాంకు కొరకు కృషిచేయాలని, అందుకు అందరి సహకారం కావాలని, తడి-పొడి మరియు ప్రమాధకరమైన చెత్త ఇంటి వద్దే వేరుచేసి ఇచ్చేలా ప్రజలకు తెలియపరచాలని, సేకరించిన చెత్తను నేరుగా యార్డులకు తరలించాలని, రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలని, దుకాణాల వద్ద, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు కనిపించకూడదని, ప్లాస్టిక్ సంచుల అమ్మకం, వాడకం చేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లాప్ (CLAP) పధకంలో భాగంగా ఇంటి వద్దకే పారిశుధ్య కార్మికులు చెత్త సేకరణ చేస్తున్నందున యూజర్ చార్జీలు చెల్లించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ తో పాటు యూజర్ చార్జీలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి, వారిచే చార్జీలు కట్టించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ములగాడ తదితర ప్రాంతాలలో ఆక్రమణలు, ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని వెంటనే తొలగించాలని కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారులు ఆదేశించారు. 59వ వార్డు, ములగాడ హౌసింగ్ కోలనీలో ఉన్న సామాజిక భవనం ఆవరణలో ఉన్న

మట్టిని తొలగించి క్రీడా మైదానంగా తయారుచేయాలని, వార్డులలో కాలువలు, రోడ్లు శిధిలావస్థలో ఉన్నందున వాటికి మరమత్తులు చేపట్టాలని, వార్డులోని పార్కులలో మౌలిక వసతులైన వాకింగ్ ట్రాక్, త్రాగునీరు, విద్యుత్, గార్డును ఏర్పాటుచేయాలని, ములగాడ అంగన్వాడి కేంద్రం వద్ద వున్న ఖాళీ స్థలంలో మరో అదనపు భవనం నిర్మించాలని, ఎక్స్-సర్వీస్ మెన్ కోలనీలో ఉన్న సామాజిక భవనంపై మరో అదనపు భవనం నిర్మించాలని, వార్డులో సెల్ టవర్ ను తొలగించాలని, హనుమాన్ నగర్ లో కొండవాలులో రక్షణగోడ నిర్మించాలని, నెహ్రూ నగర్ లో నిరుపయోగంగా ఉన్న సులాభ్ కాంప్లెక్స్ ను తొలగించి దాని స్థానంలో లైబ్రరీ నిర్మించాలని, కొత్త నక్కవానిపాలెంలో ప్రాధమిక పాఠశాల వద్దవున్న ఖాళీ స్థలంలో మరో కొత్త భవనం నిర్మిచాలని తెలిపారు. 63వ వార్డులోని కాకర్లలోవ ప్రధాన రహదారి యొక్క కాలువల మీద పై కప్పులు నిర్మించాలని, వార్డులలోని కొండవాలు ప్రాంతాలలోని కాలువలకు రక్షణ గోడలు నిర్మించాలని, క్రాంతి నగర్ లో కమ్యునిటీ భవనం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుచేయాలని, కమ్యునిటీ హాలు శిధిలావస్థలో ఉన్నందున దానిని తొలగించి, పున:నిర్మించాలని ఆయా వార్డుల కార్పొరేటర్లు కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ తెలియపరచిన ప్రతి సమస్య వార్డు అభివృద్ధి పథకంలో చేర్చి, వాటిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని, కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, రత్నాల రాజు, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, డి.ఇ.ఇ., ఎ.ఇ., శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com